మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
మంగళవారం - 15 - అక్టోబర్ - 2024 : పేజీలు 8

## జిల్లాలో 136 మద్యం దుకాణాలకు 2వేల మంది హాజరు

**ప్రశాంతంగా ముగిసిన లాటరీ ప్రక్రియ ✦ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



**అనంతపురం, అక్టోబర్ 14 మనంన్యూస్‌ప్రతినిధి :** జిల్లాలో 136 మద్యం దుకాణాలకు లాటరీ ప్రక్రియ చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని జేఎన్టీయూ ఆడిటోరియంలో మద్యం దుకాణాల లాటరీ ప్రక్రియ, జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు, లక్కీడిప్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసినట్లు ఆయన వెల్లడించారు. జేఎన్టీయూ ఆడిటోరియంలో మద్యం దుకాణాల కేటాయింపునకు లక్కీడిప్ ప్రక్రియను

మిగతా 2లో

## 'కుర్చీలు' మడత పెట్టె..!

**అధికారుల ఎంట్రీకి 'గ్రహణం' - తహసీల్దార్, సిఐ పోస్టింగులకు బ్రేక్ - రెవిన్యూ పాలన గాలికి - భారమైన లా అండ్ ఆర్డర్**




**ముదిగుబ్బ అక్టోబర్ 14, మనంన్యూస్:**
అవును, ఆ రెండు కుర్చీలు మడత పెట్టేశారు. మూడు నెలలుగా ఓ కుర్చీ, నెల రోజులుగా మరో కుర్చీ మడత పడింది. ఇలా రెండు కుర్చీలను ఇక పనిలేదన్నటుగా మడత మీద మడత పెట్టి పక్కన పెట్టేసారన్న అప ఖ్యాతి మండల ప్రజల్లో బలంగా నాటుకుపోయింది. గత మూడు నెలలుగా తహసీల్దార్ కుర్చీ కాస్తా ఖాళీగా ఏర్పడింది. అలాగే నెల రోజులకు పైగా అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ కు సిఐ ని నియమించలేదు. దీంతో రెవిన్యూ పాలన కాస్తా గాలికొదిలేసారు. ఇక మండలంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి భారంగా మారిపోయింది. మూడు మాసాల కిందట గతంలో జరిగిన సాధారణ ఎన్నికల విధు లప్పుడు ఇక్కడకు తహసీల్దార్ సరస్వతిని నియమించారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బదిలీల్లో వారి సొంత జిల్లాలకు వెళ్లిన తహశీల్దార్లల్లో భాగంగా ముదిగుబ్బ తహసీల్దార్ సరస్వతి కూడా వెళ్లాల్సి వచ్చింది. దీంతో ఆ స్థానం ఖాళీ ఏర్ప డింది. ఇక అప్పటి నుండి ఇక్కడ కొత్తగా తహసీల్దార్ను నేటికీ నియమించక పోవ డం పలు విమర్శలకు తావిస్తోంది. ప్రభు త్వానికి, ప్రజలకు కీలకమైన రెవెన్యూ శాఖలో తహసీల్దార్ నియమించకపోవడం మండలప్రజలకు తల పోటుగా మారింది.

తహసీల్దార్ లేకపోవ డంతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడాల్సి వస్తోంది. ఇక పోతే అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ కు పోలీస్ బాస్ ఎవరినేది అంతు చిక్కని సమస్యగా మారి పోయింది. గతంలో ఇక్కడ పనిచేసిన సిఐ యాతీంద్ర బదిలీపై వెళ్లి నెల రోజులైంది. అప్పటి నుండి ఇక్కడ ఎవరినీ నియమించలేదు. సాధారణ బదిలీల్లో భాగంగా శేఖర్ అనే సిఐ ని నియమించినా ఆయన నేటికీ బాధ్యతలు స్వీకరిం చలేకపోయారు. ఆయన కు రెగ్యులర్ డివో పడినా ఆయ నెందుకు ఛార్జ్ తీసుకో లేదన్న ఆలోచనలుమదిని తొలు స్తున్నా యి. అయితే ఇటీవల రూరల్ సిఐ శ్యామ్ రావు ను ఇంచార్జ్ బాధ్యతలు అప్పగిం చారు. అయితే అయన రెండు గుర్రాల మీద స్వారీ చేయాల్సి వస్తోంది. సొంత సర్కిల్ బాధ్య తలు చూసుకుంటూనే అధికా రుల ఆదేశాలమేరకుపట్టణ బాధ్య తలుకూడా తీసుకుం టున్నారు. ఇటీవల గాడి తప్పిన ట్రాఫిక్ ను కూడా తనదైన శైలిలో గాడిలో పెట్టిన విషయం విదితమే.




## క్రిస్టియన్లకు ఏ సమస్య వచ్చినా.. మీ దగ్గుపాటి ఉన్నాడని మర్చిపోవద్దు

✦ నా గెలుపులో క్రిస్టియన్ల పాత్ర ఎంతో ఉంది
✦ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సర్వసభ్య సమావేశంలో అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అనంతపురం అక్టోబర్ 14 మనంన్యూస్ ప్రతినిధి :** క్రిస్టియన్లకు ఏ సమస్య వచ్చినా.. నేనున్నానన్నది మర్చిపోవద్దని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.. నగరంలోని జీసస్ నగర్‌లో ఉన్న ఫెయిత్ చర్చిలో సోమవారం పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దగ్గుపాటి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలోపాస్టర్లసమస్యల గురించి చర్చిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లా డుతూ తన గెలుపులో క్రిస్టియన్లు, పాస్టర్ల పాత్ర ఎంతో ఉందన్నారు. ప్రతి ఒక్కరూ చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పెట్టుకొని, ఎంతో బాధ్యతగా వ్యవహరించి సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేశారన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రం 15ఏళ్లు వెనక్కు వెళ్లిందన్నారు.రు.12 లక్షల కోట్ల అప్పులు భారం

మిగతా 2లో

## భారీ వర్షాల నేపథ్యంలో అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాం

✦ జిల్లాలో ఈనెల 16, 17వ తేదీలలో అన్ని పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, హాస్టళ్లకు సెలవు
✦ కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు
✦ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



భారీ వర్షాల నేపథ్యంలో అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తుండడంతో సౌత్, సెంట్రల్ కోస్టల్ జిల్లాలు, రాయలసీమ జిల్లాలకు అలర్ట్ మెసేజ్ స్టేట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ వారు ప్రకటించడం జరిగిందన్నారు.ఈ నేపథ్యంలో జిల్లాలో అనేక జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పడం జరిగిందన్నారు. వే ఆఫ్ బెంగాల్ లో చెన్నై, నెల్లూరు దగ్గరలో ఉండడం వల్ల దాని ప్రభావం నెల్లూరు, ప్రకాశం, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలలో ఉంటే అనంతపురం జిల్లాలో 16, 17వ తేదీలలో ఆరెంజ్ అలర్ట్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.

**అనంతపురం, అక్టోబర్ 14 మనం బ్యూరో :** ఆరెంజ్ అలర్ట్ అంటే భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండొచ్చ న్నారు. రెండు రోజులపాటు ఆరెంజ్ అలర్ట్ ఉండడం వల్ల శనివారం నుంచే వివిధ శాఖల జిల్లా, మండల అధికారులతో టెలీకాన్ఫరెన్స్, వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆయా శాఖల వారీగా చేయాల్సిన బాధ్యతలను తెలియ జేసా మన్నారు. ప్రతి అధికారి తమ స్థానంలో ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఆయా శాఖల వారీగా

మిగతా 2లో



## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక''కు 77 పిటీషన్లు

జిల్లా ఎస్పీ పి.జగదీష్. ప్రజల సమస్యలను ముఖాముఖిగా విని పిటీషన్లను స్వీకరించిన జిల్లా ఎస్పీ



**అనంతపురం అక్టోబర్ 14 మనంన్యూస్ :** జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా ఎస్పీ పి.జగదీష్ పాల్గొని 77 పిటీషన్లు స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా నలమూలల నుండీ ప్రజలు విచ్చేసి తమ సమస్యలపై స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. జిల్లా ఎస్పీ జగదీష్ పిటీషనర్లతో ముఖా ముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. కుటుంబ కలహాలు, భార్యాభర్తల గొడవలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి.

## జిల్లాలో 136 మద్యం దుకాణాలకు 2వేల మంది హాజరు

ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన లక్కీడిప్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, జిల్లా ఎస్పీ పి.జగదీష్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రశాంతంగా నిర్వహించిన దుకాణాల లక్కీడిప్ ప్రక్రియ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంతంగా, పారదర్శంగా మద్యం దుకాణాల కేటాయింపు లక్కీడిప్ ప్రక్రియ జరిగినట్లు చెప్పారు. పూర్తి ప్రక్రియను వీడియోగ్రఫితో చిత్రీకరించామన్నారు. ఆయా షాపులకు టెండర్లు దాఖలు చేసిన దరఖాస్తుదారుల సమక్షంలోనే లక్కీడిప్ తీసి షాపు దక్కించుకున్న వారి పేరును ప్రకటించినట్లు చెప్పారు. ఒక దరఖాస్తు దారుడు ఒకే పేరు మీద మూడు లేదా నాలుగు దరఖాస్తులు చేసుకొని ఉండవచ్చుని, ఇక్కడ దాదాపుగా 2,000 మంది హాజరైనారని, గెజిట్ లో పొందుపరిచిన మాదిరిగా ఒక్క మద్యం దుకాణానికి గరిష్టంగా 47 మంది అని, కొన్నిచోట్ల తక్కువగాను, కొన్ని చోట్ల ఎక్కువగాను మొత్తం 136 షాపులకు రమారమి 2400 మంది దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. దరఖాస్తుదారుని లక్కీ డిప్ ద్వారా మద్యం దుకాణం లభించిన వ్యక్తికి ఆన్లైన్లో లాగిన్లో బ్యాంక్ అధికారుల ద్వారా చలానా జనరేట్ చేసి కన్ఫర్మేషన్ ను ఇవ్వడం జరిగిందన్నారు. ఇందుకు బ్యాంక్ కౌంటర్లను ఓపెన్ చేయడం జరిగిందన్నారు. అలాగే జిల్లా ఎస్పీ జగదీష్ ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టంగా నిర్వహించారు. ఈ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని ఎస్.పి పేర్కొన్నారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసి ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టినట్లు ఎస్. పి. జగదీష్ తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి, సిఐలు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## మడకశిరలో 10 మద్యం షాపుల్లో టిడిపి 9 వైసిపి 1కైవసం

**మడకశిర,అక్టోబర్14,మనంన్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డిఏ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత వైసిపి ప్రభుత్వ హయాంలో అమలు చేసిన మద్యం పాలసీని ప్రస్తుత ప్రభుత్వం రద్దుచేస్తూ కొత్త మద్యం పాలసీకి అర్డినన్స్ జారి చేసిన విషయం తెల్సిందే. ఈ నేపథ్యంలో మడకశిర నియోజకవర్గంనకు 10 మద్యం షాపులకు ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించిన విషయం తెల్సిందే. వీటిలో మడకశిరకు 4.అమరాపురం 2.గుడిబండ 2.అగళి 1.రొళ్ల 1.మొత్తం 10 బ్రాందీ షాపులు నిర్వహణకు ప్రభుత్వం సోమవారం లాటరీ పద్దతి ద్వారా ఎంపిక చేయడంతో మడకశిర నగరపంచాయతీ 2లోపివివైజయంతిమాల,పిఎస్వెంకటసుబ్బారెడ్డి. మడకశిరరూరల్ రెండు కూడా పిఎస్ వెంకట సుబ్బారెడ్డి, అమరాపురం రెండింటిలో పిఎం పంకజ మారుతిప్రసాద్,పిఎం సచిన్. గుడిబండ రెండింటిలో గిరితిమ్మప్ప, చిత్తయ్య. అగళిఆర్.రవికుమార్,రొళ్ల డివి నగేష్ లకు లాటరీ పద్దతిలో మద్యం షాపులు దక్కాయ్యి. 9మద్యం షాపులను అధికార తెలుగుదేశం పార్టీ దక్కగా, రోళ్ల మద్యంషాపుమాత్రంవైసిపి పార్టీకి దక్కింది. ఇదిలా ఉండగా ఇదేనెల 16నుంచి నగరపంచాయతీ,మండలకేంద్రాల్లో మద్యం షాపులు ప్రారంభం కానున్నాయి.

## రైతులకు పప్పు సెనగ పంపిణీ



**కనేకల్లు అక్టోబర్ 14 మనంన్యూస్ :** మండలంలోని మాల్యం గ్రామం సచివాలయం నందు సుమారు 100 మంది రైతులకు 150 క్వింటాళు పప్పుసెనగ విత్తనంను సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేసినట్టు ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఇందుకు రైతులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం శరబన గౌడ్ మాట్లాడుతూ పప్పు సెనగ రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ముందస్తుగా అర్హులైన, అవసరమున్న రైతుల పేర్లను నమోదు చేసుకుని సచివాలయాల్లో పప్పు సెనగ విత్తనం ను పంపిణీ చేస్తోందని తెలిపారు. రైతులను ఆదుకోవడం ఒక్క తెలుగుదేశం పార్టీకే సాధ్యమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో శరబన్న గౌడ కురుబ వంద్ర నాగరాజు,వేమురెడ్డి హరి, నాగేంద్ర శర్మాస్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాం

చేయాల్సిన అంశాలు ఏమిటి అనే అనేదానిపై చెక్ లిస్ట్ సిద్ధం చేసుకుని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి ఫోన్ నెంబర్లకు మెసేజ్ ద్వారా సమాచారం పంపడం జరిగిందన్నారు. భారీ వర్షాల దృష్ట్యా జిల్లాలో ఈనెల 16, 17వ తేదీలలో అన్ని పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, హాస్టళ్లకు సెలవు ప్రకటించడం జరిగిందన్నారు. ప్రతి మూడు గంటలకు ఒకసారి సైక్లోన్ అప్డేట్స్ వస్తున్నాయని, ఈనెల 16, 17వ తేదీలలో భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉందన్నారు. భారీ వర్షం అంటే 20 మిల్లీమీటర్ల నుంచి 80 మిల్లీమీటర్ల వరకు కురిసే అవకాశం ఉందన్నారు. కొన్ని ప్రాంతాల్లో 100 మిల్లీమీటర్ల వర్షం వచ్చే అవకాశం కూడా ఉంటుందన్నారు. జిల్లా కలెక్టరేట్లో శాశ్వత కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో ఒక మొబైల్ నంబర్ (8500292992), ల్యాండ్ లైన్ నెంబర్ (08554-220009)లకు ఫోన్ చేయవచ్చున్నారు. అలాగే అనంతపురం, కళ్యాణదుర్గం, గుంతకల్లు ఆర్డీవో కార్యాలయాల్లో టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతపురం ఆర్డీవో కార్యాలయం టోల్ ఫ్రీ నెంబర్ 1800-425-8802, కళ్యాణదుర్గం 1800-425-8803, గుంతకల్ 1800-425-8804 నంబర్లు ఏర్పాటు చేశామన్నారు. అలాగే వాట్సాప్ నంబర్ కూడా తెలియజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రతి మండలం, మున్సిపాలిటీలలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలో ఎవరికైనా, ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే ఫోటో, వీడియోల ద్వారా వాట్సాప్ ల ఫోన్ నెంబర్లకు పంపించాలన్నారు. అలాగే మండలాల్లోని తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో జనరేటర్ లను బ్యాకప్ గా ఏర్పాటు చేస్తున్నామన్నారు. కెనాల్ గట్లు, మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను, బ్రిడ్జిలను తనిఖీలు చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్క అంశానికి సంబంధించి నోడల్ అధికారులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో జెసిబిలు, ట్రాక్టర్లు, డ్రింకింగ్ వాటర్ ట్యాంకర్లకు సంబంధించిన వివరాలు సిద్ధంగా ఉంచుతున్నామన్నారు. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో రిజర్వ్ పోలీస్ వారిని అప్రమత్తంగా ఉండాలని, వారికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అన్ని పోలీస్ స్టేషన్లలో పోలీస్ వారిని అప్రమత్తంగా ఉండాలని తెలియజేయడం జరిగిందన్నారు. సీసీటీవీ కెమెరాల ద్వారా పరిస్థితిని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తున్నామన్నారు. జిల్లాలో ఎలాంటి మరణాలు సంభవించకుండా అన్ని జాగ్రత్తలు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పశువులు కూడా మరణించకుండా చర్యలు చేపట్టామన్నారు. నగరంలో నడిమివంక, మరువ వంక ప్రాంతాల్లో జెసిబిలు, డ్రైన్ క్లీనింగ్ మిషన్లతో క్లీనింగ్ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఆరు షెల్టర్ హోమ్స్ జాబితా తయారు చేశామన్నారు. ఈనెల 16, 17వ తేదీలలో రెండు రోజులపాటు అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రాకూడదని, అందరూ ఇళ్లలోనే ఉండాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని పనిచేస్తున్నారని, ప్రజలు కూడా తమ భాగస్వామ్యం అందించాలన్నారు. ఎక్కడా ఎటువంటి నష్టం జరగకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలోని అన్ని రిజర్వాయర్లలో 50, 60 శాతం నీరు ఉందని, నీటి ఫ్లో వచ్చినా తట్టుకో గలుగుతుందన్నారు. రిజర్వాయర్లపై ఇంజనీర్ల గస్తీ ఉంటుందన్నారు. పల్లె పండుగ కార్యక్రమం కూడా 16, 17 వ తేదీల రెండు రోజులపాటు చేపట్టడం లేదన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. సమావేశంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి, డిటిసి వీర్రాజు, డిపిఎం ఆనంద్, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్లకు ఏ సమస్య వచ్చినా.. మీ దగ్గుపాటి ఉన్నాడని మర్చిపోవద్దు

రాష్ట్రంపై పడిందన్నారు. దీనివల్ల ప్రస్తుత ప్రభుత్వం ముందు అనేక సవాళ్లు ఉన్నాయన్నారు. ఒకటవ తేదీ పింఛన్లు, వేతనాలు, అన్నదాతలకు చెల్లించాల్సిన బకాయిలు అన్ని ఒక్కొక్కటిగా చేస్తూ వస్తున్నామన్నారు. ప్రస్తుతం క్రిస్టియన్ కార్పొరేషన్ ద్వారా ఏటా 200 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామన్నారు. చర్చిల మరమ్మత్తులు, నూతన చర్చిల నిర్మాణం, తదితర వాటికి నిధులు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. పాస్టర్లకు గత మూడు నెలలుగా గౌరవ వేతనం అందలేదన్నారు. వారికి ఈ నెలలోనే వేతనాలు అందుతాయన్నారు. అనంతపురం అర్బన్ నియోజ కవర్గంలో క్రిస్టియన్ల సమస్యల పట్ల తాను వ్యక్తిగతంగా దృష్టి సారి స్తానని చెప్పారు. చర్చిల మరమ్మత్తులే కాకుండా ఎక్కడైనా... కొత్త చర్చిల నిర్మాణం కోసం స్థలం చూపిస్తే.. అందులో తన వ్యక్తిగత సాయం కూడా ఉంటుందన్నారు. కేవలం చర్చిలు మాత్రమే కాకుండా క్రిస్టియన్ల వ్యక్తిగత సమస్యలు తనదృష్టికితీసుకొస్తే వాటిని కూడా పరిష్కరిస్థా న న్నారు. దీన్ని బాధ్యతగా స్వీకరిస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు కొండవీటి సుధాకర్ నాయుడు, పాస్టర్ విజయ్ కుమార్, టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు, పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు, అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పీ మార్కు, జాయింట్ సెక్రెటరీ పాస్టర్ వి మనషే, సెక్రటరీ పాస్టర్. జి.ఆర్. ఆనంద్,ట్రెజరర్ కె. జీవన్ బాబు, కార్యవర్గ సభ్యులురూఫస్కుమార్,పాస్టర్ శాంత వర్ధన్, జహంగీర్,జాషువా, అసోసియేషన్ గౌరవ అధ్య క్షులు డాక్టర్. బందెల రాజు, అసోసియేషన్ గౌరవ సలహాదారులు వై.పి. బాబు, బిషప్,వాసు అనిల్ కాంత్, నారా లోకేష్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడుజే.ఆనంద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావంతో కురిసే వర్షాల వలన ప్రజలు అప్రమత్తతతో ఉండాలి

**పుట్టపర్తి అక్టోబర్ 14 మనంన్యూస్ :** సత్య సాయి జిల్లా వ్యాప్తంగా తుఫాను ప్రభావంతో మూడు రోజులు పాటు కురిసే వర్షాల వలన ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కు గురికాకుండా అప్రమత్తత్వం ఉండాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ సూచించారు. ఆగ్నేయ బంగాళాఖాతం, ఆనుకుని ఉన్న హిందూ మహాసముద్రం మీదుగా ఏర్పడిన ఆవర్తనం పశ్చిమ-వాయువ్య దిశగా కదిలి ఆగ్నేయ బంగాళాఖాతం మీదుగా ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ సూచనల మేరకు జిల్లాలో 14 నుండి 17 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు తగినంతగా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, సోమవారం పుట్టపర్తి సాయి ఆరామంలో పాత్రికేయ సమావేశములో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అరేబియా సముద్రం మధ్యలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా గత రెండు రోజులుగా విపత్తును ఎదుర్కొనే క్రమంలో జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి క్షేత్రస్థాయిలో ఆయా శాఖ అధికారులు పర్యటించి ప్రజలకు, రైతులకు వీలైనంతగా ఆయా శాఖల ద్వారా వారిని అప్రమత్తం చేసే విధంగా తగిన సూచనలు ఇవ్వడం జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు. డివిజన్ , మండల, గ్రామస్థాయిలో అన్ని శాఖల సమన్వయంతో అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా పాత భవనాలలో నివసించే కుటుంబాలు వాటిని వెంటనే ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, నదులు, వంకలు ప్రవహించే నీటికి దూరంగా ఉండాలని రోడ్లపై వెళ్లే వాహనదారులు కూడా తగిన జాగ్రత్తలతోప్రయాణించాలన్నారు. రోడ్డు కు అడ్డంగా నీరు ప్రవహిస్తే వాటిని దాటే ప్రయత్నం చేయరాదన్నారు. నీటి ప్రవాహం తగ్గిన తరువాత రోడ్డు దాటివెళ్లాలని సూచించారు. అత్యవసరం పరిస్థితులు ఉంటే తప్ప ఎవరు బయటికి రావద్దని వర్షాకాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని సుదూర ప్రయాణాలు కూడా వాయిదా వేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా పునరావస కేంద్రాలు, విద్యుత్తు, నీటి సరఫరా, బస్సు సౌకర్యాలు, వైద్య ఆరోగ్యశాఖ సేవల పై అవసరమైన మేరకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు పాఠశాలలకు సెలవులు ప్రకటించటం జరిగిందని వసతి గృహాల విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు కూడా నిరంతర పర్యవేక్షణ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గ్రామాల్లో రైతులు వేసుకున్న వేరుశనగ పంటను తీయకుండా ఈ నాలుగు రోజులలో వర్షం ముగిసిన తర్వాత పంటను తీసుకోవాలని ఒకవేళ పంటను తీసి ఉన్నట్లయితే ఆ పంటను సురక్ష ప్రదేశముగా ఉన్న నీరు నిల్వ ఉండని ప్రదేశంలో కుళ్లిపోకుండా వర్షం నీరు బయటికి పోయే విధంగా టార్పోలియన్ ను కప్పి తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పంటలను సంరక్షించుకునేందుకు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని రైతులకు కలెక్టర్ సూచించారు. కళాశాల విద్యార్థులు ప్రమాదకరమైన స్థితిలో ఉండే వంకలు, వాగులు,కాలువల వైపు వెళ్లరాదని కలెక్టర్ తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా 443 మంది గర్భిణీ స్త్రీలకు కాన్పుల సమయం వస్తున్నందున అలాంటి వారిని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తగినంత జాగ్రత్తగా సేవలందించుటకు చర్యలు తీసుకుంటున్నామనికలెక్టర్పేర్కొన్నారు. గృహ నిర్మాణ పనులు కూడా వాయిదా వేసుకోవాలని ,జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 24/7 గంటలు పనిచేసే విధంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని వర్షాల సమస్యలు ఏవైనా ఉంటే08555-289039/939299719నంబర్లకు సంప్రదించ వచ్చునన్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పాల్గొన్నారు.

## లక్కీ డ్రాలో లిక్కర్ షాపులు దక్కించుకున్న పలువురు

**కణేకల్ అక్టోబర్ 14 మనంన్యూస్ :** కనేకల్ ఎక్సైజ్ పరిధిలో 6 మద్యం షాపులను లక్కీ డ్రా ( లాటరీ ) పద్ధతిలో ప్రక్రియను పలువురు దక్కించుకున్నారు. కనేకల్ ఎక్సైజ్ పరిధిలో కణేకల్ కు 4, బొమ్మనహాల్ మండల పరిధిలో 2 మొత్తం 6 మద్యం షాపులకు గాను 146 దరఖాస్తులు అందాయని ఎక్సైజ్ సిఐ ఉమాబాయి తెలిపారు. లక్కీ డ్రా ప్రక్రియలో దక్కించుకున్న వారి వివరాలు ఇలా..112- వడ్డే చంద్రశేఖర్,113-పి.వి. మారుతి ప్రసాద్,114- ఆర్. నాగరాజు,115-జి. రమేష్ బాబు,116-జి. కుల్లాయి స్వామి,117-వై. వెంకటేశులు దక్కించుకున్నారు.

# ఆర్ఎంపీల సేవలు అమోఘం

– మీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తాం – సమావేశంలో ఎమ్మెల్యే కాలవ హామీ



**రాయదుర్గం అక్టోబర్ 14 మనంన్యూస్ :** గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్య సేవలు ( ప్రథమ చికిత్స ) అందిస్తున్న ఆర్ఎంపీలు, పిఎంపీల సేవలు అమోఘమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని అడిగేశ్వర ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ ఆర్ఎంపీల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలికి పూలమాల వేసి సాల్వతో సత్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ముందుగా గుర్తొచ్చేది ఆర్ఎంపీలు. పేద ప్రజలకు వైద్య సేవల్లో అందు బాటులో ఉంటూ వారికి ప్రథమ చికిత్సఅందించిప్రాణాలుకాపాడుతున్న ఆర్ఎంపీల సేవలు అమోఘం. ఎందుకంటే గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు అతి తక్కువ ఫీజుకు ప్రథమ చికిత్స అందిస్తూ, తదుపరి మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ వైద్య సేవలకు పంపుతున్నారన్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో పల్లె ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించడంతో పాటు వారి వెంటే ఉంటూ చికిత్స అందే వరకు అక్కడే ఉంటారని గుర్తు చేసారు. ఈ నేపథ్యంలో ప్రజలు సంహిత గ్రామీణ వైద్యులకు ఎంతో ఆధారాభిమానాలతో చూస్తున్నారన్నారు. ప్రస్తుతం మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వచ్చిన ఆధునిక చికిత్స విధానంపై ప్రతి ఒక్క ఆర్ఎంపీలు అవగాహనా తప్పని సరి కాబట్టి సంహిత ఆర్ ఎంపీల,పీఎంపీలుతగుజాగ్రత్తలు పాటించాలన్నారు. వీరు కరోనా గడ్డుకాలంలో అందించిన సేవలు అమోఘం అన్నారు. కాబట్టి ఎవరిపైన ప్రభుత్వం కక్ష సాదింపులు, అధికారుల వేధింపులు ఉండవని అన్నారు.మీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాన్ని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హామీఇచ్చారు. ఈకార్యక్రమంలోఆర్ఎంపీల యూనియన్ అధ్యక్షులు జేఎస్ ప్రసాద్, స్థానిక ఆర్ఎంపి నాయకులు, ఆర్ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.



## భారీ బందోబస్తు నడుమ జెఎన్టీయులో మద్యం షాపుల లాటరీ

సమీక్షించిన జిల్లా ఎస్.పి.జగదీష్



**అనంతపురం అక్టోబర్14 మనంన్యూస్ప్రతినిధి :** అనంతపురం జెఎన్టీయు ఆడిటోరియంలో సోమవారం మద్యం దుకాణాల టెండర్ల ఓపెన్ లాటరీ ప్రక్రియను భారీ పోలీస్ బందోబస్తు నడుమ నిర్వహించారు. ఆడిటోరియం, పరిసరాలలో ఎలాంటి ఘటనలకు తావు లేకుండా చేపట్టిన పటిష్ట బందోబస్తును జిల్లాఎస్పీ పి.జగదీష్ సమీక్షించారు. బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ వెంట అనంతపురం అర్బన్, రూరల్ డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, టి.వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

# చౌడేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు

నాయకులను ఘనంగా సన్మానించిన ఆలయ ధర్మకర్త డిసి ఈశ్వరయ్య, తొగట వీర క్షత్రియ సంఘం అధ్యక్షులు సిసి హరి



**సోమందేపల్లి టౌన్ అక్టోబర్14 మనంన్యూస్ :** తొగట వీర క్షత్రియులు ఆరాధ్య దైవం, కొంగు బంగారమై విరాజిల్లు సోమందేపల్లిలోని పాత ఊరిలో వెలసినశ్రీ చౌడేశ్వరి మాత దసరా నవరాత్రి ఉత్సవాలలో చివరి రోజు రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జోలి శాఖ మాత్యులు సవిత భర్త, టిడిపి నాయకులు వెంకటేశ్వరరావు మండల టిడిపినాయకులుతోకలిసి శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగ ఆలయ ధర్మకర్త డిసి ఈశ్వరయ్య,తొగటవీర క్షత్రీయ సంఘం అధ్యక్షులు సిసి హరి వెంకటేశ్వరరావ్ ను సాదరంగ ఆహ్వానించి,అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించి, శాలువాతో వెంకటేశ్వరరావు ను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంకట రాముడు, మాజీ ఎంపీపీ వెంకటేష్లు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు డివి ఆంజనేయులు,మాధవ నాయుడు, ఎంపిటిసి పూజారి ఈశ్వరయ్య, రంగ నా,ప్రసాద్, గట్టు మహేంద్ర, రంగన గోపాల్, పూజారి శంకర, రామంజి, శ్రీనివాసులు, డీలర్ తూముకుంట బాలు తదితరులు ఉన్నారు. **ఆలయ ధర్మకర్త డిసి దంపతులకు ఘన సన్మానం :** సోమందేపల్లి మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ ధర్మకర్త డిసి ఈశ్వరయ్య దంపతులను ఆలయ ప్రాంగణంలోఘన సన్మానం చేశారు. తొగట వీర క్షత్రియ సంఘ అధ్యక్షులు సిసి హరి, రంగన్న ప్రసాద్లు మిఠాయిలు తినిపించి, శాలువలు పూలమాలతోసత్కరించారు. దసరా పండుగను పురస్కరించుకుని అమ్మవారి నవరాత్రి వేడుకలను దిగ్విజయంగా నిర్వహించినందుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో చౌడేశ్వరి దేవాలయ కమిటీ సభ్యులు, జ్యోతి సేవా సమితి సభ్యులు, తొగట వీర క్షత్రియ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## పూడికతీత తొలగింపు పనులు వేగవంతంగా పూర్తి చేయండి

నగర మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం అక్టోబర్ 14 మనంన్యూస్ ప్రతినిధి :** వర్షాల నేపథ్యంలో పూడి కతీత తొలగింపు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని నగర మేయర్ మహమ్మద్ వసీం అధికారులను ఆదేశించారు.సోమవారం నగరంలోని శాంతి నర్సింగ్ హోమ్, సోమనాథ్ నగర్,రజక్ నగర్, సాయి నగర్,అశోక్ నగర్ ప్రాంతాల్లో జరుగుతున్న పూడికతీత పనులను మేయర్ మహమ్మద్ వసీంతో పాటు డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య,కోగటం విజయ భాస్కర్ రెడ్డిలు పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో 2,3 రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో నగరంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని వంకలు,కాలువలలో పూడికతీత పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వంక పరివాహక ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. అవసరమైతే ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సైపుల్లా బేగ్, రహంతుల్లా ,ఈఈ లు షాకిర్ హుస్సేన్, రాధాకృష్ణ, వైసీపీ నాయకులు రామచంద్ర, అరవింద్, రమేష్ తోపాటు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహిస్తాం

హిందూపురం పార్లమెంటు తెదేపా కార్యనిర్వాక సభ్యులు నీరు గంటి చంద్రశేఖర్



**సోమందేపల్లి టౌన్ అక్టోబర్ 13 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన నైపథ్యంలో ఈనెల 17వ తేదీన వాల్మీకి జయంతిని అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని హిందూపురం పార్లమెంటు తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాక సభ్యులు నీరు గంటి చంద్రశేఖర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లోనూ ఈ పండుగను అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొనడం జరిగిందన్నారు. ప్రభుత్వం గతంలోనే ఈ నిర్ణయం తీసుకోగా.. తాజాగా ఉత్తర్వులు జారీ చేయడంతో రాష్ట్రంలో లక్షలాది మంది వాల్మీకులు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. మరో వైపు వాల్మీకి మహాసేన నేతలు అక్టోబర్ 17న సెలవు దినంగా కూడా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈనెల17నవాల్మీకి జయంతి అధికారకంగాఅనంతపురంజిల్లా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుండడం వాల్మీకులం దరికీ శుభసూచకం ఉన్నారు. గతంలో ప్రభుత్వాలు వాల్మీకి జయంతిని మరచినప్రస్తుతకూటమిప్రభుత్వంరాష్ట్రపండుగ వాల్మీకిజయంతి నిర్వహిం చడం నాయకుల గొప్పతనానికి నిదర్శనం అన్నారు. ప్రతి మండల కేంద్రంలోకూడానాడు జరిగే వాల్మీకి జయంతి కార్యక్రమాన్నికలిసికట్టుగాజయప్రదంచేయాలని పార్టీలకు అతీతంగావాల్మీకులందరూపాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ధర్మవరంలో లేబర్ ఆఫీస్ ఏర్పాటు చేయాలంటూ సిఐటియు నిరసన ప్రదర్శన

**ధర్మవరం అక్టోబర్ 14 మనంన్యూస్ :** జిల్లాలో పెద్ద పట్టణమైన ధర్మవరంలో కార్మిక శాఖ కార్యాలయాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు సోమవారం గాంధీనగర్ సర్కిల్ వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి సిఐటియు మండల కన్వీనర్ జె.వి.రమణ,కో కన్వీనర్ టి.అయూబ్ ఖాన్. ఎం బాబులు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూధర్మవరంలో గతంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీస్ ఉండేదని,వైసిపి ప్రభుత్వ హయాంలో శ్రీ సత్యసాయి జిల్లా ఏర్పడిన తర్వాత ధర్మవరంలో ఉన్న లేబర్ ఆఫీసును కొత్తచెరువుకు తరలించారన్నారు.పట్టు, చేనేత పరిశ్రమలకు ప్రసిద్ధి గాంచిన ,రెవిన్యూ డివిజన్ కేంద్రమైన ధర్మవరం పట్టణంలో వేలాదిమంది కార్మికులున్నారన్నారు. వారంతా కార్మిక శాఖ సేవలకు దూరమవుతున్నారన్నారు ధర్మవరంకు కార్మిక శాఖ కార్యాలయం ఎంతో అవసరమన్నారు. కార్మికులకు ఎంతగానో ఉపయోగపడుతున్న లేబర్ ఆఫీస్ను కొత్తచెరువుకు మార్చడంలో అంతర్యమేమిటని నాయకులు ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ధర్మవరంలో కార్మిక శాఖ కార్యాలయాన్ని నెలకొల్పాలని లేకుంటే డివిజన్ పరిధిలోని కార్మికులందరినీ కలుపుకొని పెద్దయత్తున ఆందోళన చేస్తామని నాయకులు హెచ్చరిం చారు. ధర్మవరానికి లేబర్ ఆఫీస్ వచ్చే దాకా అనేక రకాల పోరాటాలకు తాము సిద్ధమవుతామని,ఆందోళనలు ఉధృతంచేస్తామనినాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పుల్లన్న, ఓబు లేసు, వెంకటేష్,వెంకట్రాముడు,పెద్దక్క,ముకుంద, జయమ్మ, చౌడమ్మ, నాగవేణి, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.



# బోయ రత్నాకరుడు వాల్మీకి జయంతి వేడుకలపై చర్చలు

ఎమ్మెల్యే కాలవకు మెమోరండం అందజేస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు సభ్యులు





**రాయదుర్గం అక్టోబర్ 14 మనంన్యూస్ :** బోయ రత్నాకారుడు వాల్మీకి జయంతి వేడుకలను జరుపుకోవాలని అదేవిధంగా వాల్మీకి జయంతి వేడుకలకు సహకరించాలని వాల్మీకి సంఘం అధ్యక్షులు ప్రభుత్వ లాంఛనాలతో ఈనెల 17న రాష్ట్ర మంతటా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను జరుపుకోనున్నారని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప కమిటీ సమావేశంలో తన అభిప్రాయాన్ని తెలిపారు. ఆదివారం రాయదుర్గం పట్టణంలోని కోటలో మారెమ్మ దేవాలయం వద్ద ఉన్న వాల్మీకి నూతన కళ్యాణ మండపంలో ఆ సేవా సమితి కార్యదర్శి ఎన్.టి సిద్ధప్ప, ఉపాధ్యక్షులు మలకన్న,పై తోట రఘు, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులు మురళి, మాజీ కౌన్సిలర్ తిప్పేస్వామి, గోనబావి శ్రీనివాసులు, గంగాధర, పై తోట ముత్తయ్య తదితరులతో కలిసి మహర్షి వాల్మీకి జయంతి ఉత్స వాలను జరుపుకోవాల్సిన విధానంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సమా వేశంలో సభ్యులతో చర్చిస్తూ ఈనెల 17న మహా శివుత్సవాలు సాధారణంగా జరుపు కుందా మన్నారు. నవంబర్ మాసం మొదటి వారంలో కళ్యాణ మండపం ప్రారంభోత్సవంతో పాటు జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకుం దామని సభ్యుల అభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకు న్నారు. కళ్యాణ మండపంలో పునరుద్ధరణ పనులు మరో15రోజుల్లో పూర్తికానున్నాయని అందులోనూ కార్తీకమాసం కావడం మంచి రోజులున్నాయాని అప్పుడే మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకొని కళ్యాణ మండపం ప్రారం భించుకుందామని పలువురు సభ్యులు సమావేశం లో తెలపడంతో అందరూ ఏకాభిప్రాయంతో నిర్ణయం తీసుకు న్నారు. ఈనెల 17న వాల్మీకి కళ్యాణ మండపంలో మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి పూజలు చేసి అనంతరం బైక్ ర్యాలీగా వెళ్లి శాంతినగర్ లోని చంద్రబాబు నాయుడు పార్కులో వెలిసిన భక్తకన్నప్ప విగ్రహానికి పూజలు నిర్వహించి వివిధ ప్రాంతాల మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించి సర్కిల్లో ఉన్న మహర్షి వాల్మీకి విగ్రహం వద్దకు బైక్ ర్యాలీ చేరుకొని మహర్షికి పూజలు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచి తిరిగి బైక్ ర్యాలీ వాల్మీకి కళ్యాణ మండపం కు చేరుకునేలా కమిటీ సభ్యులు తీర్మానించారు. ఈ నేపథ్యంలో సభ్యుల అభిప్రాయం మేరకు స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులను కలిసి సమావేశంలో చర్చించిన సమాచారాన్ని తెలియ జేయాలని అధ్యక్షుల దృష్టికి తెచ్చారు. అనంతరం రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే కాలవను వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి ఉపాధ్యక్షులు ఇతరసభ్యులతో కలిసి ఎమ్మెల్యే నివాసంకు చేరుకుని సమావేశంలో చర్చించి తీసుకున్న ఏకాభిప్రాయ నిర్ణయంను ఆయన దృష్టికి వాల్మీకి సంక్షేమ సేవా సంస్థ అధ్యక్షులు తీసుకెళ్లారు. అనంతరం వాల్మీకి కళ్యాణ మండపం పునరుద్ధరణ పనుల విషయాలను వివరించి వాటర్ పైపు డైవర్ట్ చేయు విషయమై చర్చించి కళ్యాణ మండపం పురోగతికి ఎంపీ నిధులు కేటాయించేలా సహకరించి స్థానిక ఎమ్మెల్యేగా ఆర్థికపరంగా మీ వంతు సహాయ సహకారాలు అందించాలని వినతి పత్రం అందజేస్తూ ఆయన ఎమ్మెల్యేను కోరారు. ఈ సమావేశానికి ఆ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, రాయుడు, సభ్యులు అజయ్ టైలర్ రఘు, సిద్ధలింగప్ప, రాముడు, చంద్ర, ఎల క్ట్రిషన్ సిద్ధప్ప, దేవేంద్ర తదితరులు హాజరయ్యారు.

# వైకాపా బలోపేతానికి నిరంతరం కృషి చేస్తాం



**సోమందేపల్లి టౌన్ అక్టోబర్14 మనంన్యూస్ :** మండలంలో వైకాపా పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తామని సోమందపల్లి పట్టణ అధ్యక్ష, ఉపాధ్యక్షులు పేర్కొన్నారు. మూడు రోజుల క్రితం శ్రీ సత్య సాయి జిల్లా వైకాపా అధ్యక్షురాలు ఉష శ్రీ చరణ్ ఆశీస్సులతో సోమందేపల్లి పట్టణ అధ్యక్షులుగా గోవిందమ్మ గారి శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడిగా గట్ట మంజునాథ్ నియమితుల య్యారు. ఈ సందర్భంగా స్థానిక మనం పత్రిక విలేకరులతో వారు మాట్లాడుతూ మండలంలో వైకాపా పూర్వ వైభవానికి కృషి చేస్తామన్నారు. పార్టీ అధిష్టానం తమ మీద పెట్టిన బాధ్యతను విస్మరించకుండా మండలంలోని 46 గ్రామాల పరిధిలో కార్యకర్తలకు పార్టీ అభిమానులకు నిరంతరం అందుబాటులో ఉంటామని, వారి కష్ట సుఖాలలో పాలుపంచుకుంటామన్నారు. మొన్న జరిగిన ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా వైసిపి పార్టీకి 40% పైగా ఓటర్లు ఉన్నా రన్నారు. చంద్రబాబు పవన్ కళ్యాణ్ బిజెపిలో ఆడిన మైండ్ గేమ్ తో రాష్ట్ర ప్రజలు మోసపోయారని ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు గడుస్తున్నా ఏ ఒక్క సంక్షేమ పథకం ఇప్పటివరకు అమలు కాలేదు అన్నారు. ప్రజలను మధ్యపెట్టిగద్దెఎక్కిన కూటమి ప్రభుత్వం వంద రోజులు లోనే ప్రజల తిరస్కరణకు గురవు తున్న విషయం నేడు అన్ని వర్గాలలో ఉందన్నారు. ఐదేళ్ల కాలంలో రమారమి మూడు లక్షల కోట్లు సంక్షేమనందించిన వైసిపి ప్రభుత్వాన్నిఓడించి తప్పు చేశామన్న భావన ప్రజలలో ఇప్పుడిప్పుడే మొదలైంది అన్నారు. పెనుగొండ నియోజక వర్గంలోగ్రూపుతగాదాలతోపాటు, కొన్ని ప్రత్యేక మైన సమస్యలు ఉన్నాయని వాటన్నిటినీ పరిష్కరిం చుకొని తమ నేత ఉషశ్రీ చరన్ను తప్పకుండా మరో మారు పెనుగొండ పీఠంపై కూర్చో పెడతా మని పేర్కొన్నారు. సోమందేపల్లి మండలంలో ఎటువంటి వివాదాలకు తావు లేకుండా అన్ని వర్గాలను కలుపుకుపోతామన్నారు. అధిష్టానం తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయమన్నారు. ముఖ్యంగాతమకుఅన్నివిధాలసహాయ సహకారాలు అందిస్తున్న పార్టీ సీనియర్ నాయకులు రమా కాంత్ రెడ్డి, జెడ్పిటిసి డిసి అశోక్ మరికొందరు నేతలకుకృతజ్ఞతలుతెలిపారు. జెడ్పిటిసి స్వగృహం లో ఉషశ్రీ చరణ్..... మేజర్ పంచాయతీలోని జెడ్పిటిసి డి సి అశోక్ కుమార్ స్వగృహమునందు పెనుగొండ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఉషశ్రీ చరణ్ ను పట్టణ అధ్యక్షుడు గోవిందమ్మ గారి శ్రీనివాసులు ఉపాధ్యక్షులు గట్ట మంజునాథ్ కలసి తమను నియమించినందుకు పుష్ప గుచం అందించారు. ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆమె వారిని కోరారు.

# దర్గా పెద్దల నిర్ణయాలతో భక్తులకు తప్పని తిప్పలు



**బొమ్మనహల్ అక్టోబర్ 13 మనంన్యూస్ :** మండల పరిధిలోని దర్గా హెూన్నూర్ గ్రామంలో వెలిసిన పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీశ్రీశ్రీ వన్నూరు స్వామి దర్గాకు కర్ణాటక, ఆంధ్ర రాష్ట్రాల నుంచి భక్తులు ప్రతి గురువారం, శుక్రవారం, ఆదివారాల నందు భారీగా తరలివచ్చి స్వామిని దర్శించుకుని రాత్రి దర్గాలో నిద్రించేసీ స్వగ్రామం కు తిరిగి వెళ్లడం ఆనవాయితీ. దర్గాలో భక్తులు ఇబ్బం దులకు గురవుతున్నారని గ్రామస్తులు తెలిపారు. బహిర్భూమికి, తాగునీటికి చాలా ఇబ్బందులకు భక్తులు గురి అవుతున్నారని, గతంలో దర్గా దక్షిణ భాగంలో, పడమటి భాగంలో, తూర్పు భాగంలో భక్తులు దర్గా ప్రవేశానికి గేటులు ఉండేవి. ఆలయ పెద్దల నిర్ణయాల వల్ల ఆ రహదారులు బంద్ చేయడం వల్ల నీటి సౌకర్యానికి, మలమూత్రాలకు, నిత్యవసరసరుకులకు,తాగునీరు తెచ్చు కోవడానికి, వాహనాల పార్కింగ్ కు చాలా ఇబ్బందికరంగా ఉందని భక్తులు తెలిపారు. అనంతపురం, బళ్లారి, ఉరవకొండ పట్టణాలు చెందిన భక్తులు స్వామి దర్శనార్థమే వచ్చి దర్గాలో సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నామని భక్తుల ఆవేదన వ్యక్తం చేశారు. దర్గాకు లక్షల రూపాయలు ఆదాయం వచ్చిన దర్గాలో శుభ్రత లేక బహిర్భూమి సైతం అక్కడే చేస్తున్నారని వారు తెలిపారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా దర్గా పెద్దలు నిర్ణయాలు తీసుకోవడం మంచిది కాదని విద్యావంతులు, మానవ హక్కుల పెద్దలు ఆరోపిస్తున్నారు. దర్గాలో ఎవరు ఏ నిర్ణయాలు చేసినా భక్తులకు సౌకర్యంగా ఉండాలని, భక్తులకు ఇబ్బందులకు గురి చేయడం మంచిది కాదని భక్తుల అవే రక్తం చేశారు. దర్గాలో శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తమై దర్గా నందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పోలీసు ఉన్నత అధికారులుఆదేశించిన నేటికీ దర్గా పెద్దలు అమలు చేయలేదని, ఒకే స్థలంలో రాకపోకలు, రహదారులు బంద్ చేసి అదే స్థలంలో షెల్టర్ ఏర్పాటు చేయడం ఇవన్నీ భక్తులకు ఇబ్బందులు గురిఅవుతున్నారనిభక్తులుపేర్కొన్నారు. ఇప్ప టికైనా దర్గా పెద్దలు గుర్తించి వచ్చిన భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

# పాపంపేటలో దాహం...దాహం...

10 రోజులుగా నీటి ఎద్దడి

**అనంతపురం అక్టోబర్14,మనంన్యూస్:** అనంతపురం రూరల్ మండలం, నారాయణపురం పంచాయితీలోని పాపంపేటలో నీటి ఎద్దడి తీవ్ర రూపం దాల్చింది. గత 10 రోజులుగా నీటి సమస్యతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాపంపేటలోని రక్షిత మంచినీటి పథకం ద్వారా అం దుతున్ననీటిసరఫరాఅర్ధంతరంగా ఆగిపోవడంతో ప్రజలు పాట్లు వర్ణనాతీతం. ఈ విషయమై పంచాయితీ అధికారులకు, సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా స్పం దన కరువైందని వాపోతున్నారు. వేసవి కాలం రాకనే దుస్థితి ఇలా ఉంటే ఇక అప్పటిపరిస్థితిఎలాఉంటుందన్న ప్రశ్నలు స్థానికులకు కలవర పెడుతున్నాయి. నీటి ఎద్దడి తీర్చాల్సిన అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారనే ఆరో పణలువెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి సమస్యను తీర్చాలని, లేకుంటే ఖాళీ బిందెలతో ఆందోళన తప్పదని హెచ్చరించారు.

# లిక్కర్ లక్కంటే సందిరెడ్డి దే ఐదు దుకాణాలు ఆయనకే



**అనంతపురం అక్టోబర్ 14 మనంన్యూస్ ప్రతినిధి :** మద్యం దుకాణాల లాటరీలో బీజేపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులు పంట పండింది. ఆయన ఏకంగా ఐదు దుకాణాలను దక్కించుకున్నారు. సోమవారం సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో కలెక్టర్ చేతన్ ఆధ్వర్యంలో లాటరీ తీయగా ధర్మవరం మున్సిపాలిటీలో దుకాణం 1, 4, ధర్మవరం రూరల్లో 12, ముదిగుబ్బ మండలంలో 19, బత్తలపల్లి మండలంలో 14వ నంబర్ దుకా ణాలు ఆయనకు దక్కాయి. ఒక్కరికే ఐదు దుకాణాలు దక్కడం విశేషం.

# సమస్యల పరిష్కారానికే పల్లె పండుగ




**ముదిగుబ్బ అక్టోబర్ 14, మనంన్యూస్ :** ముదిగుబ్బ మండలంలో పల్లె పండుగ వారోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. పెద్ద చిగురు రేవు, ఉప్పలపాడు, రాళ్ల అనంతపురం, నల్లచెర్లో పల్లి గ్రామ పంచాయతీల నందు నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 14 నుంచి 20 తేది దాకా ఏర్పాటు చేసిన పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఎంపీపీ మాట్లాడుతూ పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమాన్ని పండగ వాతావరణంలో గ్రామ ప్రజలు జరుపుకోవడం చాలా శుభప్రధమన్నారు. పంచాయతీల్లో ఎంపీపీ సిసి రోడ్లుకు భూమి పూజ చేశారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా డాగౌట్ పాండ్ లకు భూమి పూజ చేశారు. కార్యక్రమం లో ఎంపీడీఓ విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరి సహకారంతోనే గ్రామ అభివృద్ధి

**రాప్తాడు,అక్టోబరు 14, మనంన్యూస్:** గ్రామ ప్రజలందరి సహకారంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని రాప్తాడు ఎంపీడీవో విజయలక్ష్మి సూచిం చారు. సోమవారం మండలంలోని హంపాపురం, బండమీద పల్లి గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో విజయలక్ష్మి మాటా ్లడుతూ గ్రామ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేశార న్నారు. అభివృద్ధి పనులు సకాలంలో నిర్వహించడానికి స్థానిక పాలకవర్గ సభ్యులు, ప్రజలు సహాయ సహకారాలు అందించాలని కోరారు. రెండు గ్రామాలలో దాదాపు రూ. 50 లక్షలతో సి సి దారుల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో సావిత్రి, ఈసీ మురళి, టెక్నికల్ అసిస్టెంట్ హాజార,ఫీల్డ్ అసిస్టెంట్ మధుసూదన్, సర్పంచ్ లక్ష్మీదేవి, ఎంపీటీసీ సభ్యుడు రవి, పంచాయతీ సెక్రెటరీ దివాకర్, తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రతాప్, నాగరాజు, రంగప్ప, ఆదినారాయణ పాల్గొన్నారు.





### సత్యసాయి జిల్లాలో అత్తాకోడళ్లపై సామూహిక అత్యాచారం ఘటనపై

# ప్రత్యేక కోర్టు ద్వారా విచారణ జరిపిస్తాం..

### కఠిన చర్యలతోనే మహిళలపై అత్యాచారాలకు అడ్డుకట్ట : సీఎం చంద్రబాబు

**అనంతపురం అక్టోబర్ 14 బ్యూరో మనం న్యూస్ :** మహిళలపై అత్యాచారాలు,నేరాలు చేసేవారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. మహిళలపై జరిగే నేరాల విషయంలో నిందితులకు ఖచ్చితంగా, వేగంగా శిక్ష పడేలా దర్యాప్తు సాగాలని సిఎం ఆదేశించారు. మహిళలపై నేరాలకు పాల్పడితే శిక్ష తప్పదనే భయం నేరగాళ్లలో రావాలని చంద్రబాబు అన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో అత్తాకోడళ్ళపై జరిగిన సామూహిక అత్యాచార ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం డీజీపీ, ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. ఇందులో భాగంగా శ్రీసత్యసాయి జిల్లా, చిలమత్తూరు మండలం, నల్లబొమ్మనిపల్లిలో అత్తాకోడళ్లపై సామూహిక అత్యాచార ఘటనలో జరుగుతున్న విచారణపై సమీక్షించారు. ఈ ఘటనలో నిందితులకు తక్షణం శిక్షలు పడేలా చేయాల్సిన అవసరం ఉందని సీఎం పేర్కొన్నారు. కేసు విచారణకు ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేసి త్వరితగతిన విచారణ జరపాలని డి.జి.పి ని కోరారు.విషయాన్ని హైకోర్టుకు విన్నవించి ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేద్దామని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడటానికి, మహిళలకు స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దీనితో పాటు గతంలో బాపట్ల జిల్లాలో మహిళపై సామూహిక అత్యాచారం, హత్య ఘటనపై కూడా ప్రత్యేక కోర్టు ద్వారా విచారణ జరిపించి నిందితులకు వెంటనే శిక్ష పడేలా చేయాలని సిఎం అన్నారు. లైంగిక వేధింపులు, మహిళలపై దాడి వంటి అంశాలపై కఠినంగా వ్యవహరించి త్వరగా న్యాయం చేయాలన్నదే తమ ప్రభుత్వ విధానమన్నారు.శ్రీ సత్యసాయి జిల్లా ఘటనకు సంబంధించి ఇప్పటికే పలు కీలక అంశాలను దర్యాప్తు బృందం రాబట్టిం దన్నారు. అత్యాచారానికి పాల్పడ్డ నిందితులు దొంగతనాలకు పాల్పడుతుండటంతో పాటు అత్యా చారాలకు పాల్పడతారన్న అంశం విచారణ లో తేలిందన్నారు. నేరగాళ్లను గుర్తించడానికి, కట్టడి చేయడానికి, కఠినంగా శిక్షలు వేయడానికి టెక్నాలజీ ద్వారా సాక్ష్యాలను సేకరించాలని సిఎం సంబంధిత అధికారులను ఆదేశించారు. నేరస్తులను పట్టుకోవడంలో సిసి కెమేరాలు సహా అందుబాటులో ఉన్న అన్ని సాంకేతిక అంశాలను వాడుకోవాలని సూచించారు. నేరస్తులను వెంటనే గుర్తించే వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా సీసీటీవీ కెమెరాల సంఖ్యను పెంచే యోచనలో ప్రభుత్వం ఉందన్నారు. ఇప్పటికే ఉన్న సీసీటీవీ కెమెరాలను పూర్తిగా అందుబాటులోకి తేవడంతో పాటు కొత్తవాటిని ఏర్పాటు చేయాలని సిఎం ఆదేశించారు. అదే విధంగా నేరాలను అరికట్టేందుకు ప్రజల సహకారం కూడా తీసుకోవాలన్నారు. ఎక్కడైనా లైంగిక వేధింపులు, ఘర్షణలు, వివాదాలు, అసాంఘిక కార్యకలాపాలు జరిగితే ఆ సమాచారాన్ని, వాటికి తగ్గ ఆధారాలను పోలీసులతో పంచుకోవాలని సిఎం కోరారు. ప్రజల సహకారంతో నేరాల అడ్డుకట్ట, మరింత సమర్థవంతంగా చేయవచ్చని సిఎం పేర్కొన్నారు.పోలీసులకు సమాచారం పంపిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామన్న నమ్మకాన్ని కూడా పోలీసు శాఖ ప్రజలకు కల్పించాలని సిఎం అన్నారు. ఈ విషయంలో అపోహలు తొలగించి ప్రజల సహకారం తీసుకోవాలని సిఎం సూచించారు. ప్రజల ప్రాణాలకు, మహిళల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. ప్రతి వ్యక్తికి, ప్రతి మహిళ స్వేచ్ఛగా తిరిగేలా రాష్ట్రంలో శాంతి భద్రతలు కల్పించేందుకు అవసరమైన ప్రతి చర్య తీసుకుంటామని సిఎం చంద్రబాబు అన్నారు.

# నీలకంఠాపురంలో కన్నుల పండువగా దసరా ఉత్సవాలు

### – ఎద్దులబండినెక్కి జంబూసవారీ చేసిన రఘువీరా దంపతులు



**మడకశిర, అక్టోబర్ 14,మనంన్యూస్:** నీలకంఠాపురం దేవస్థానములలో దసరా ఉత్సవాల్లో భాగంగా శనివారం విజయదశమి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యులు, నీలకంఠాపురం దేవస్థానములు కమిటీ సేవా ట్రస్టు చైర్మన్ రఘువీరారెడ్డి దంపతులు శ్రీమతి సునీతా రఘువీర్ తమ నివాసంనుంచి తమ ఎద్దుల బండిలో దేవస్థానములు వరకు జంబూసవారీగా వచ్చి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలను జరిపించి మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదం స్వీకరించారు. సెమీ మానుకు పూజలు చేసి విల్లును చేతబట్టి సెమీ వృక్షంనకు బాణం సంధించారు.విజయదశమి వేడుకలను చూసేందుకు నీలకంఠాపురం చుట్టు ప్రక్కల గ్రామాల రైతులు, ప్రజలు తమ తమ ఎద్దుల బండిలో జంబూసవారీగా తరలివచ్చి వేడుకలను వీక్షించారు. మహిళలు నిర్వహించిన కోలాట నృత్యం ప్రజలను ఎంతగానోఆకట్టుకుంది.జంబూసవారీలో భాగంగా తమ ప్రతిభను కనబర్చిన ఎద్దులబండి దారులకు వారు బహుమతులను ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో శ్రీరామరెడ్డి కుటుంబ సభ్యులు ,దేవస్థానములు ప్రధాన అర్చకులు శ్రీవాష్, నరేష్ బట్టర్,గ్రామస్తులు,యాత్రికులు, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు, మహిళలు భక్తులు పాల్గొన్నారు.



# మా గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించండి

**బొమ్మనహాల్ అక్టోబర్ 13 మనంన్యూస్ :** మండల పరిధిలోని బొల్లనగుడ్డం, కల్లు హొల, గోవిందవాడ, దర్గా హొన్నూర్‌తో పాటు కనేకల్ మండలం బిదురుకుంటాం, గరుడ చెడు, ఎమ్మిగనూరు,కర్ణాటకలోని రూపనగుడి, శంకరబండ, ధనలక్ష్మి క్యాంప్ మీదుగా బళ్లారికి నడిచే రాయదుర్గం డిపో ఆర్టీసీ బస్సు రద్దు చేయడంతో ఆ గ్రామాలకు బస్సు సౌకర్యం కరువై ప్రజలు కష్టాలు గురవుతున్నామని ఆ గ్రామాల ప్రజలు తెలిపారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక మధ్యలోనే బడి మానేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గర్భవతులు, బాలింతలు, వికలాంగులు, వృద్ధులు బస్సు సౌకర్యం లేక పలు ఇబ్బందులకు గురవుతున్నారని, గతంలో కనేకల్ మీదుగా రాయదుర్గం డిపో ఆర్టీసీ రెండు బస్సులు అధికారులు నడిపే వారిని వర్షాలు వచ్చి కనేకల్ మాల్యం హగిరిలో రహదారి కోతకు గురి కావడంతో బస్సులు రద్దు చేశారని వారు తెలిపారు. గ్రామాల ప్రజల ఇబ్బందులు స్వయంగా కళ్ళారా చూసిన ఎం.ఎల్.ఎ కాల్వ శ్రీనివాసులు, వెంటనే అధికారులతో చర్చించి కోతకురైన రహదారిని వెంటనే మరమ్మత్తులు చేయించారని గ్రామ ప్రజలు తెలిపారు.




ఉరవకొండ, రాయదుర్గం డిపో ఆర్టీసీ బస్సులు తిరుగుతున్న మా గ్రామాలకు రాయదుర్గం డిపో అధికారులు బస్సులు నడపడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కనేకల్లు, దర్గా హొన్నూర్ మీదుగా గతంలో రెండు బస్సులు తిరిగేవని ప్రస్తుతం రాయదుర్గం డిపో అధికారులు ఒక బస్సు మాత్రమే నడుపుతున్నారని, మరోఒక బస్సు సర్వీసును రద్దుచేసారని గ్రామస్తుల తెలిపారు. రద్దు చేసిన బస్సును కనేకల్, కనేకల్ క్రాస్ మీదుగా బళ్లారికి నడుపుతున్నారని, వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజల అవసరాల కోసం ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులను అధికారులు నిర్లక్ష్యం వహించి వారికి నచ్చిన చోట బస్సులు నడుపుతున్నారని, పల్లెల మీదుగా నడిచే ఆర్ టి సి బస్సులను వెంటనే పునరుద్ధరించాలని, ఇలాగేకొనసాగితేరాయదుర్గండిపో వద్ద గ్రామస్తులు నిరసన వ్యక్తం చేస్తామని వారు తెలిపారు. మా గ్రామాలపై ఆర్టీసీ అధికారులు ఎందుకు ఇంత చిన్నచూపుఅని వారు ప్రశ్నించారు. ఆర్టీసీ బస్సు మా గ్రామాల మీదుగా తిరిగే సమయంలో మంచి కలెక్షన్లు వచ్చేవని, గ్రామాల ప్రజలకు అన్ని విధాల సౌకర్యాలు ఉండేవని, నిత్యవసర సరుకులు, మెరుగైన చికిత్స కోసం బళ్లానికి వెళ్లాలంటే మంచి సౌకర్యం ఉండెదని, ప్రస్తుతం ఆర్టీసీ అధికారులు బస్సుల రద్దు చేయడంతో ప్రజలు నానా ఇబ్బందులకు గురి అవుతున్నామని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు 8 గ్రామాల ప్రజలను ఇబ్బంది కలిగిస్తున్న రాయదుర్గం ఆర్టీసీ అధికారుల పై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామల ప్రజలు కోరుచున్నారు.

# కియా అనుబంధ ఆర్ కె కంపెనీలో దసర ఉత్సవాలు



**సోమందేపల్లి టౌన్ అక్టోబర్ 14 మనంన్యూస్ :** కియా అనుబంధ సంస్థ పాపిరెడ్డిపల్లిలోని ఆర్ కె ఫెసిలిటిస్ మెనేజ్ మెంట్ సర్వీసెస్ కార్యాలయం లో శనివారం దసర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగ ఆర్ కె ఫెసిలిటిస్ యాజమాన్యమైన రమాకాంత్ రెడ్డి ఆయన తనయులు పార్థసారథిరెడ్డి,యశ్వంత్ రెడ్డి లు అమ్మవారి చిత్ర పటానికి పూజలు చేసారు. వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య వాహనాలకు ఆయుధ పూజ నిర్వహించారు.అనంతరం బెస్ట్ ఎంప్లైగ ఎన్నికైన శ్రీనివాసన్ ను సత్కరించారు. ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసి కంపెనీని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని కోరారు.మీ సహకారంతోనే కంపెనీ అత్యున్నత స్థాయికి చేరుకుందని మీ కుటుంబాలు ఆనందంగ గడపాలి అని ఆర్ కె ఫెసిలిటి మేనేజ్ మెంట్ సర్వీసేస్ కార్మికులకు తెలిపారు. పార్థసారథిరెడ్డి మాట్లాడుతూసమాజంలో విలేఖరుల పాత్ర అమోఘమని,ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులు విలేఖరులే అని, వారిని సత్కరించడం తమ బాధ్యత అన్నారు.అనంతరం విలేకరులను శాలువాలతో సత్కరిస్తూ పూలమాలలు వేసి సన్మానించి,స్వీట్ బాక్సులు అందించారు.ఈ కార్యక్రమంలో ఆర్ కె ఫెసిలిటి మేనేజ్ మెంట్ సర్వీసేస్ ప్రధాన ఉద్యోగి తోటా వేణు మరియు సిబ్బంది పాల్గొన్నారు...





# సీతాపలాలు గుండె జబ్బులకు దివ్యఔషదం

### – క్యాన్సర్ రోగాల బారిన పడకుండా అదుపు చేస్తోంది



**మడకశిర, అక్టోబర్ 14, మనంన్యూస్:** వర్షకాల శీతాకాలంలో కొండల్లో గుట్టల్లో విరివిగా దొరికే సీతాఫలం తింటే గుండె జబ్బులకు దివ్యఔషదంగా పనిచేస్తుందని, ఆరోగ్యం కూడా మెరుగుపదితుందని నిపుణులు వివరిస్తున్న విషయం తెల్సిందే. సీతాఫలం మనిషి ఇమ్యూనిటీని పెంచేందుకు ఎంతగానో దోహద పడుతుంది. తద్వారా ఆరోగ్యసమస్యలు,సీజనల్‌వ్యాధులు దూరమవుతాయి. సీతా ఫలాలు మానసిక స్థితిని అదుపుచేస్తుంది. దీనివల్ల డిప్రెషన్ కూడా దూరమవుతుంది. హై బీపీ సమస్యను తగ్గిస్తుంది. ఈ ఫలాలు క్యాన్సర్ రోగాలకు వ్యతిరేకంగా పోరాడుతుంది. క్యాన్సర్ కణాలను బాగానే తగ్గిస్తుంది. కొలన్, స్టొమక్,బ్రెస్ట్ క్యాన్సర్ తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. ఇక ఆలస్యం ఎందుకు ఈ సీజన్లో విరివిగాదొరికేసీతాపలాలనుతినండిగుండెజబ్బులతో పాటు, సీజనల్ వ్యాధులు నుంచి ఉపశమనం పొందండి, క్యాన్సర్ బారిన పడకుండా జాగ్రత్త పడండి.

# ఈ పంట నమోదు జాబితా ప్రదర్శన

**గార్లదిన్నె అక్టోబర్ 14 మనంన్యూస్ :** 2024 ఖరీఫ్ ఇ-పంట చేసినా రైతుల జాబితా సామాజిక తనిఖీ పరిశీలన కోసం గార్లదిన్నె మండలంలోని అన్ని రైతుసేవా కేంద్రంలో ప్రదర్శన చేయడము జరిగిందని మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ పేర్కొన్నారు.16లోఈపంటచేస్తున్న రైతు అందరు తమ గ్రామంలో ఉన్న రైతు సేవా కేంద్రం సందర్శించిలిస్ట్ లో వివరాలు చెక్ చేస్కోవాలి అని కోరడం జరిగినది.ఏమన్నా వివరాలు తప్పుగా ఉంటే ఆర్‌బికే స్టాఫ్‌కితెలపనిఅనికోరడంజరిగినది.అలాగే సరినా వివరాలు ఇచి దిద్దుబాటు ( కరెక్షన్ ) చేస్కోవాలి అని సూచించండి జరిగినది. 18వ తేదీ తుది జాబితా ప్రదర్శన చెయ్యడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.



## సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ



**బొమ్మనహల్ అక్టోబర్ 14 మనంన్యూస్ :** మండల పరిధిలోని బందూరు గ్రామం నందు విద్యార్థులతో కలిసి సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి నీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ప్రస్తుత వాతావరణ మార్పుల వల్ల జలుబు, దగ్గు, జ్వరము ప్రబలే అవకాశాలు ఉన్నాయి,కాబట్టి ప్రతి ఒక్కరూ రాత్రి సమయంలోదోమతెరలువాడిసీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా,చికెన్ గున్యా వంటి వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పని సూచనలు అందించినట్టు వాడు తెలిపారు. ముఖ్యంగా రాబోయే రెండు మూడురోజుల లోవర్షాలుఎక్కువగా ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినది కాబట్టి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పరి సూచనలు అందించినట్టువారుతెలిపారు.కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం



**లేపాక్షి అక్టోబర్,14 మనంన్యూస్ :** మండల పరిధిలోని చోళసముద్రం గ్రామంలో ఆదివారం రాత్రి గుండెపోటుతో మరణించిన ఎరుకుల బాలు కుటుంబాన్ని పరామర్శించిన లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రమనందన్ అలానే కుటుంబ సభ్యులకు తక్షణ సహాయం 10వేల రూపాయలు అందివ్వడం జరిగింది. స్థానిక ఎస్సి కాలానికి చెందిన హరిజన రామంజినప్ప అనే వ్యక్తి ఇటీవల మరణించిన కారణంగా వారి కుటుంబాన్ని పరమర్శించి వారికి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన చైర్మన్. రమనందన్ కు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జయచంద్ర,దుర్గనాని, చెన్నకృష్ణ,గంగరాజు తదితరులు పాల్గొన్నారు...

## విద్యుత్ తీగలతో భయాందోళనలకు గురవుతున్న గ్రామస్తులు



**అమడగూరు అక్టోబర్ 14 మనంన్యూస్ :** మండల పరిధిలోని అమడుగురుపంచాయతీ ఏ పట్లవాండ్లపల్లి గ్రామంలో సుమారు నాలుగు ఐదు గృహాల పైన విద్యుత్ తీగలు గృహాలపైన తాకడంతో వర్షాకాలంలో ఎప్పుడుఏంప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు గతంలో విద్యుత్ శాఖ అధికారులకువివరణఇచ్చిన పట్టించుకోలేదని వర్షాకాలపు సమయంలో జరిగే ప్రమాదాలను వారు అరికట్టాలని విద్యుత్ అధికారులను గ్రామస్తులు కోరారు

## మట్కా రాస్తే వారిపై కఠినమైన చర్యలు

**బొమ్మనహాల్ అక్టోబర్ 14 మనంన్యూస్ :** రాబడిన సమాచారం మేరకు స్థానిక ఎస్సై నబి రసూల్ తన సిబ్బందితో కలిసి మండల పరిధిలోని గోనెహాల్ గ్రామంలో విధుల్లో భాగంగా పర్యటించి అక్కడ మట్కా రాస్తున్న సత్యనారాయణ రెడ్డి, అతనితోపాటు మరో 6 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 13 వేల 300 రూపాయలు, అలాగే మట్కా చీటీలను స్వాధీనంలోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా మట్కా రాస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో ఎవరైనా ఎక్కడైనా మట్కా వ్రాసిన సమాచారం పోలీసులకు ప్రజలు అందించాలని కోరారు.

# జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం..

### పంటలు నష్టపోకుండా రైతులు జాగ్రత్తలు పాటించాలి

**అనంతపురం అక్టోబర్ 14 మనం న్యూస్ ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపిన విధంగా రాబోయే నాలుగు రోజులు అల్పపీడన ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని సంబంధిత అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ పంటలు నష్టపోకుండా రైతులు ముందస్తు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులు విజ్ఞప్తి చేశారు.జిల్లాలో ప్రస్తుతం వేరుశనగ పంట కోత దశలో ఉందని,ఈ సమయంలో పంట కోతను వర్షాలు తగ్గేంత వరకు వాయిదా వేయాలని అధికారులు కోరుతున్నారు. ఒకవేళ పంట కోత జరిగి ఉంటే దాన్యం వర్షానికి తడవకుండాటార్పాలిన్‌పట్టలతోఎత్తయిన ప్రదేశంలో కప్పి ఉంచాలన్నారు. పచ్చి కట్టే నుర్పిడి చేసే యంత్రాల ద్వారా పంట నుర్పిడి చేయాలన్నారు. అలాగే పత్తి పంట కోత దశలో వుందని కనుక వర్షానికి తడవకుండా పత్తి తీసివేయాలన్నారు. అదేవిధంగా ఇతర పంటలు పూత దశలో ఉన్నందున జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు.భారీ వర్షాల సమయంలో వ్యవసాయంలో చేయగలిగిన, చేయకూడని పనులను తెలియజేస్తున్నారు.పొలాల్లో డ్రైనేజీ వ్యవస్థలను ఏర్పాటు చేయడం వలన అదనపు నీటిని నిర్వహించడంలో పొలాల్లో నీటి ఎద్దడిని నివారించడంలో అది సహాయ పడుతుం దన్నారు.నీటపారుదల కాలువలు చెరువుల కట్టడాలు, మరమ్మత్తులు చేయించడం వలన లోతట్టు ప్రాంతంలో ఉండే పొలాలు మునిగిపో కుండా చేయవచ్చన్నారు.భారీ వర్షపాతం, తుఫాన్లను అంచనా వేసిన వెంటనే 80శాతం పక్వానికి వచ్చిన పంటలను వెంటనే కోయడం వలన నష్టాన్ని తగ్గించడానికివీలవుతుందన్నారు.అలాగే పండించిన ఉత్పత్తులను సురక్షితమైన స్థలంలో ఉంచాలని,ఉత్పత్తులనుయాంత్రికంగా ఆరబెట్టాలన్నారు. నేల నిర్వహణ కోసం రైతులు నేలను కప్పి ఉంచే పంటలు సాగు చేయడం వలన నేల నిర్మాణాన్ని మెరుగు పరచవచ్చన్నారు.నీటిని గ్రహించి ప్రవాహాన్నితగ్గించే సామర్థ్యము పెరుగుతుంద న్నారు. కోతకుగురికాకుండానేలను కాపాడు కోవచ్చన్నారు. వరద పీడిత ప్రాంతాలలో నీట మునిగిన పంటలను తట్టుకునే రకాలను అనుసరించాల న్నారు. నీరు నిలబడి ఉన్న పంట పొలాల నుండి అదనపు నీటిని తీసివేసి చెరుకు, మొక్కజొన్న, అరటి మొక్కలు వాటిని నిటారుగా ఉంచడానికి, కూరగాయలు, పండ్ల మొక్కలకు యాంత్రిక మద్దతు చేయడం ద్వారా పంట నష్టాన్ని తగ్గించుకోవచ్చని సూచిస్తున్నారు.వరి పంటలో పాక్షికంగా ప్రభావితమైన పొలాల్లో పొలం నుండి అదనపు నీటిని తీసివేసి, ఎరువులను తగిన మోతాదులో పైపాటుగా వేసుకోవాలన్నారు. పొలాల్లో పంటల విత్తనాలు వరదల వలన కొట్టుకొని పోతే విత్తనాలకు ప్రత్యామ్నాయంగా వేరే పంటలను సాగు చేయాలన్నారు. నష్టపోయిన పంటలు వేగంగా కోలుకోవడానికి, నష్టాన్ని తగ్గించడానికి పై పాటుగా నీటిలో కరిగే ఎరువులను పిచికారి చేయవలెనని సూచిస్తున్నారు. అధిక నీటి నిల్వ ఉండడం వలన పంటలు సూక్ష్మ పోషకలోపాలనుచూపుతాయన్నారు. వర్షము ఆగిన వెంటనే సూపర్ పోషకాలు, ఎరువులను పంటలపై పిచికారిచేయాలన్నారు.భారీవర్షాలుకురిసే సమయంలో రైతులు చేయకూడని పనులను కూడా వ్యవసాయఅధికారులు రైతులకు తెలియజేస్తున్నారు.ముఖ్యంగావర్షపుసమయంలో పంట ఉత్పత్తులనుబహిరంగమైదానంలో ఉంచకూ డాద న్నారు. వర్షం కురిసినప్పుడు పంటలకు పురుగు మందులు,ఎరువులనుపిచికారి చేయడానికి వెళ్ళవద్దన్నారు.వర్షపునీటినిఎక్కువసేపు పొలాల్లో ఉంచకూడదన్నారు..దీనివలన పంట కుళ్ళిపోయే ప్రమాదం ఉందన్నారు.అంతేకాకవివిధరకాల వ్యాధులు వ్యాప్తి చెందగలవన్నారు. కనుక రైతులు అనేక జాగ్రత్తలు పాటించి తమ తమ పంటలు, వాటి ఉత్పత్తులను కాపాడుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## నాడు ఎన్టీఆర్ కిలో బియ్యం రూ 2కే పంపిణీకి శ్రీకారం

### - నేడు చంద్రబాబు టిఫిన్ భోజనాలు రూ 5కే ఆకలి తీరుస్తున్నారు - ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**మడకశిర, అక్టోబర్ 14,మనంన్యూస్:** నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నందమూరి తారక రామారావు(ఎన్టీఆర్)కిలో బియ్యం రూ 2కే పంపిణికి శ్రీకారం చుట్టి పేదల కుటుంబాలు కడుపునిండా భోజనం చేసేలా కృషి చేస్తే, నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు బాబు నాయుడు కేవలం రూ 5లకే టిఫిన్,భోజనం డిన్నర్ అందిస్తూ ఎందరో పేదల ఆకలి తీరుస్తున్నారని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు. మడకశిర పట్టణం, అమరాపురం రోడ్డులో మూతపడ్డ అన్న క్యాంటిన్‌ను సోమవారం ఎమ్మెల్యే తో పాటు ఆయన సతీమణి శ్రీమతి ఉమాదేవి రాజు,పార్టీ ఇంచార్జీ తిప్పేస్వామి, నగరపంచాయతీ కమిషనర్ రంగస్వామి తదితరులు కలసి పునః ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ గతంలో టిడిపి పాలనలో పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటిన్లను ప్రారంభిస్తే వైసిపి అధికారంలోకి వస్తూనే క్యాంటిన్లను మూసేసి పేదల కడుపు కొట్టారన్నారు. ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తే అన్న క్యాంటిన్లను పునః ప్రారంభిస్తామని ఎన్డిఏ కూటమి ఇచ్చిన హామీని నిలబెట్టుకుని అన్న క్యాంటిన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. టిడిపి ఆధ్వర్యంలో తమ సొంత నిధులతో అన్న క్యాంటిన్లను ఏర్పాటు చేసి పేదల ఆకలితీర్చడం ఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్యే రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ వీఎం పాండురంగప్ప,5మండలాలకు చెందిన పార్టీ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.



## సింగనమలలో పల్లె పండుగ..

### సిసి రోడ్లునిర్మాణానికి శంకుస్థాపన



**సింగనమల అక్టోబర్ 14 మనంన్యూస్ :** సింగనమల పల్లె పండుగ కార్యక్ర మంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని పశు వైద్యశాల సమీ పంలో 36 లక్షల నిధులతో సిసి రోడ్లు నిర్మాణానికి నాలుగు లక్షల 50 వేలు రూపాయలతో ఇంకుడు గుంతలు. నిర్మాణానికి. తహసిల్దార్ ఎస్ బ్రహ్మయ్య. ఎంపీడీవో నిర్మల కుమారి. ఏ పీ ఓ శ్రీదేవి. పంచాయతీ కార్యదర్శి లీలారాణి. వీఆర్వో తాతయ్య. వైస్ ఎంపీపీ విజయ. ఇంజనీరింగ్ అసిస్టెంట్ జయశ్రీ. అనిల్. శంకుస్థాపన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సి వెంకటేశు. చిన్న నాగ ముని. మాసుల చంద్రమోహన్. బోయ సత్యనారాయణ. ఎం ఆదినారాయణ. గ్రామ కమిటీ అధ్యక్షుడు బండి వెంకటనారాయణ. డీలర్ మసూద్ వలి శంకర్ నారాయణ. జడేజా డీలర్. సత్యనారాయణ. ఆదినారాయణ. బోయ వెంకట నారాయణ. శివపురం ఏరి స్వామి. మహేష్ యాదవ్. ఆర్మీ జిలాన్. షేక్షావలి. ఉపాధి హామీసిబ్బంది తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలి

### - మండల స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్

లేపాక్షి, అక్టోబర్ 14,మనం న్యూస్ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రానున్న మూడు రోజుల్లో కురియనున్న భారీ వర్షాలకు ప్రజలను అప్రమత్తం చేయాలని మండలంలోని అన్ని శాఖల అధికారులు వారి వారి పంచాయతీలలో ప్రజలకు అవగాహన కల్పించాలని ఏపిఐఎంపి ప్రాజెక్ట్ డైరెక్టర్, మండల స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్ తెలిపారు. అల్పపీడనం వలన వచ్చే భారీవర్షాలకు తీసుకోవాల్సిన ముంద జాగ్రత్తలపై సోమవారం ఉదయం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు మండల స్థాయి అధికారులతో ఆయన సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతు 14, 15, 16 తేదిల్లో భారీ వర్షాలు సంభవించవచ్చని వాతావారణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీచేసిందన్నారు.ఈనేపద్యంలోదెబ్బతినేపంటలు,పొలాలు, ఇళ్లు, చెరువులు, కుంటలపై ఎప్పటిప్పుడు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండిపిఓనరసింహమూర్తితో పాటు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# పల్లె ప్రగతికి బాటలు వేస్తాం



**కొత్తచెరువు అక్టోబర్ 14 మనంన్యూస్ :** పల్లెల అభివృద్ధికి అభివృద్ధి బాటలు వేస్తామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా సోమవారం కొత్తచెరువు మండల కేంద్రంలో జడివానలోనే తడుస్తూ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. వర్షం కురుస్తున్న లెక్క చేయక అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి శ్రీకారం చుట్టారు.కొత్త చెరువు మండలంలోని అన్ని గ్రామాలకు కలిపి రూ.3 కోట్ల 30 లక్షలతో మంజూరైన అభివృద్ధి నిర్మాణ పనులకు కొత్త చెరువు మండల కేంద్రంలో, లోచర్ల పంచాయతీలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో టెంకాయ కొట్టి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ. 4500 కోట్లతో గ్రామాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం బాటలు వేస్తోందని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు లేనివిధంగా రాష్ట్రవ్యాప్తంగా 30వేల పనులకు టుమారో 4500 కోట్లతో అభివృద్ధి పనులు కు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు పుట్టపర్తి నియోజకవర్గంలో సుమారు 20 కోట్లకు పైగా నిధులతో అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు ఈరోజు కొత్తచెరువు మండలంలో మూడు కోట్ల 30 లక్షలతో ఈ అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆమె వెల్లడించారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో గ్రామాల్లో ఒక అభివృద్ధి పని జరగలేదని పేర్కొన్నారు జగన్ పాలల్లో పంచాయతీలను నిర్వీర్యం చేశారని ఎద్దేవా చేశారు టిడిపి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర ప్రగతికి బాటలు వేశారని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రోడ్లు త్రాగునీరు, పారిశుధ్యం వీధిలైట్లు ఏర్పాటు చేసి పలు అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని ఆమె

- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- మునుపెన్నడూ లేనివిధంగా పంచాయతీలను తీర్చిదిద్దుతాం
- జడివాన లో పల్లె పండుగ వారోత్సవాల్లో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- రూ.3 కోట్ల 30 లక్షలతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ

వెల్లడించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిమాట్లాడుతూ,ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చొరవతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధికి బీజం పడిందన్నారు. వైసిపి ప్రభుత్వ హయంలో గ్రామాల్లో ఎక్కడా నయా పైసా అభివృద్ధి జరగలేదని మండిపడ్డారు. ఇక గ్రామాల్లో ప్రగతి పుంజుకుంటుందని అందుకు ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త చెరువు మండల టిడిపి,జన సేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# విద్యుత్ ఏఈపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి..

– పల్లె పండుగ వారోత్సవాల సందర్భంగా పని చేయని అధికారులపై ఎమ్మెల్యే ఫైర్...

**కొత్త చెరువుఅక్టోబర్ 14 మనం న్యూస్ :** కొత్తచెరువు విద్యుత్ ఏఈ శ్రీనివాస్ పై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త చెరువు లో పల్లె పండుగ వారోత్సవాలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సోమవారం విచ్చేసిన సందర్భంగా కొత్త చెరువు మండల కేంద్రంలో స్థానికులు విద్యుత్ సమస్యలపై ఎమ్మెల్యే కి పిర్యాదు చేశారు. గతంలో కూడా ఎమ్మెల్యే కి విద్యుత్ పై పిర్యాదులు రావడంతో అక్కడి నుంచే విద్యుత్ ఏఈకి పోన్ చేస్తే స్పందించలేదని ఎమ్మెల్యే మండిపడ్డారు.చాలా సార్లు తన పోన్ ద్వారా విద్యుత్ శాఖ ఏఈకి ఎన్నో సార్లు పోన్ చేస్తే స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరకు కొత్త చెరువు మండల పరిషత్ సర్వసభ్య



సమావేశంలో కూడా స్థానిక ప్రజాప్రతినిధులు విద్యుత్ సమస్యలపై ఫిర్యాదు చేశారని అప్పుడు తానే స్వయంగా ఏఈని పిలిచి పది రోజుల్లోగా సమస్యను పరిష్కరించాలని చెప్పినప్పటికీ ఇంతవరకు పట్టించుకోలేదని హెచ్చరించారు. ప్రజలు ఎమ్మెల్యే కి సమస్యలను విన్నవిస్తే దానికి విద్యుత్ అధికారులు పరిష్కారం చూపకపోవడం పై ఎమ్మెల్యే పల్లె సింధూర తీవ్రంగా మందలించారు. ప్రజల నుంచి అనేకసార్లు విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు వస్తె కనీసం స్పందనలేదని ఫైర్ అయ్యారు.పద్ధతి మార్చుకొని ప్రజల కోసం పనిచేయాలని విద్యుత్ అధికారులను హెచ్చరించారు. మళ్లీ ఇలాంటివి పునరావృతం అయితే మీపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని, మీపైఉన్నతాధికారులకుపిర్యాదు చేస్తానని పేర్కొన్నారు. ఇదే ఫైనల్ వార్నింగ్ అంటూ ఎమ్మెల్యే విద్యుత్ ఏఈ ని హెచ్చరించారు. దీంతో అక్కడున్న స్థానిక ప్రజలు ఎమ్మెల్యే పని తీరుపై శభాష్ అని ప్రశంసించారు. పని చేయని అధికారులపై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఈ సందర్భంగా హెచ్చరించారు.

# సాగునీటి సాధనకై బస్సు యాత్రను జయప్రదం చేయండి

**బొమ్మనహల్ అక్టోబర్ 14 మనంన్యూస్ :** సాగునీటి సాధనకై సిపిఐ చేపట్టిన బస్సు యాత్రను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఇక వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని 15వ తేదీ సిపిఎం ఆధ్వర్యంలో జరుగు పక్ష యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఎం, నాగమణి పిలుపునిచ్చారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ ఉంతకల్లు జలాశయా నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలని, హెచ్.ఎల్.సి ఆధునీకరణ పనులు వెంటనే చేపట్టాలని, భైరవని తిప్ప ప్రాజెక్టు కు జీడిపల్లి నుండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలి. సత్యసాయి శ్రీరామ్ రెడ్డి త్రాగునీటి పథకాల నిర్వహణకు నిధులు కేటాయించాలి, రెగ్యులర్ సిబ్బందిని నియమించాలి, జిల్లాలో త్రాగునీటి పథకాలకుప్రతి సంవత్సరం హంద్రీనీవా ద్వారా పది టీఎంసీలు కేటాయించాలి, హంద్రీనీవా ఆయకట్టు వీళ్లకు సాగునీరు ఇవ్వాలి చెరువులు కుంటలు నింపాలని ఈనెల 15 నుండి 20వ తేదీ వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బస్సుయాత్ర 21 వ తేదీ కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నాజరుగుతుందని ఆమె తెలిపారు.ఈ బస్సు యాత్ర ప్రారంభానికి కర్ణాటక సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులుకామ్రేడ్ ఏ సత్యబాబు హాజరవుతున్నారు. యాత్రలోసిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ వీ రాంభూపాల్. జిల్లా కార్యవర్గ సభ్యులు బాల రంగయ్య, నాగేంద్ర కుమార్, జిల్లా కమిటీ సభ్యులు యమ్.నాగమణి,చంద్రశేఖర్, కృష్ణమూర్తి, అచ్చు ప్రసాద్, మల్లికార్జున మండల కమిటీ సభ్యులు శ్రీనివాసులు, ఓబులేసు వన్నూరు స్వామి తదితరులు పాల్గొంటున్నా లో ట్లు ఆమె తెలిపారు.

# బదిలీపై వెళుతున్న అధికారులకు ఘన సన్మానం



**పుట్టపర్తి అక్టోబర్ 14 మనంన్యూస్ :** మండల అభివృద్ధి కార్యాలయంలో పలువురు అధికారులు బదిలీపై వెళుతున్న తరుణం లో వారిని ఘనంగా సన్మానించారు.పుట్టపర్తి మండలం ఎంపీడీవో కార్యాలయం నందు పని చేస్తూ బదిలీ పై వెళ్తున్న ఈఓ అర్డి అశోక్ కుమార్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ సుబ్రమణ్యం, పంచాయితీ కార్యదర్శులు జయపాల్ రెడ్డి, తేజ, పుష్ప, శివ శంకర్ నాయక్, మహమ్మద్ హాజిత్ లను వారు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలోపుట్టపర్తిమండలంలోవారు చేసిన సేవల గురించి వివరించారు. పనులను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఏవి రమణారెడ్డి మాట్లాడుతూప్రతిఅధికారికిబదిలీలు, పదవీ విరమణలు సహజమని, ఎక్కడికి వెల్లినా వారివృత్తిలోమంచిపేరుతేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మండల అధ్యక్షుడు ఏవి రమణారెడ్డి, మాజీ ఎంపిపి శ్రీరామ రెడ్డి, ఇన్చార్జి ఎంపీడీవో ఇందిరా బాల, కార్యాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం

– ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**మడకశిర, అక్టోబర్ 14,మనంన్యూస్:** మడకశిర మండలం, ఆమిదాల గొంది పంచాయతీ, టిడి పల్లి గ్రామానికి చెందిన శ్రీరాములు భార్య అనారోగ్యం బారిన పడడంతో మెరుగైన వైద్య చికిత్స కోసం కర్నూలు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించడంతో మృతురాలి మృతదేహాన్ని తమ స్వగ్రామానికి తీసుకొచ్చేందుకు అంబులెన్స్ ఖర్చులనిమిత్తం ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఆర్థిక సహాయం అందించి మరొక్కసారి తన దాతృత్వంను చాటుకున్నారు. కార్యక్రమంలో టిడిపి యువనాయకుడు, మడకశిర ప్రభుత్వ ఆస్పత్రిఅభివృద్ధికమిటీడైరెక్టర్ టిడిపల్లి మంజునాథ్ గౌడ్,మారుతిపాల్గొన్నారు.

# టిడిపి పట్టణ అధ్యక్షుడు వాల్మీకి మనోహర్‌కు గుండె పోటు

– మెరుగైన వైద్య చికత్సకోసం ఎమ్మెల్యే రాజు ఇంచార్జీ తిప్పేస్వామిలు చేయూత

**మడకశిర, అక్టోబర్ 13,మనంన్యూస్:** మడకశిర పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వాల్మీకి మనోహర్ ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురికావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన అనంతపురం ఓ ప్రవేట్ ఆస్పత్రికి తరలించారు.మెరుగైన చికిత్సకోసం బెంగళూరు ఆస్పత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మనోహర్ గుండె పోటుకు గురై




అస్పత్రిలోచేరిన సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు రూ 3లక్షలు,పార్టీ ఇంచార్జీ తిప్పేస్వామి రూ 2లక్షలు మొత్తం రూ 5లక్షలు చికిత్స కోసం ఆర్థిక సహాయంను ఎమ్మెల్యే వ్యక్తిగత పిఎ రవికుమార్ ద్వారా మనోహర్ కుటుంబ సభ్యులకు అందించారు.ఎమ్మెల్యే, ఇంచార్జీలు కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపుతూ అధైర్యపడకండి అన్ని విధాలుగాటిడిపి అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని భరోసా నిచ్చారు.

# సిసి రోడ్లలకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కాలవ



**డి. హీరెహాల్ అక్టోబర్ 14 మనంన్యూస్ :** మండల పరిధిలోని సోమలాపురం,హెూసగుడం, మల్లికేతి,పులకుర్తి, నాగలాపురం, తిమ్మాలాపురం, గ్రామాల యందు పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు సందర్శించి ఆయన చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాగే అంగన్వాడికేంద్రాన్నిప్రారంభించారు. పూలమాలల తో శాలువాతో ఘనంగా ఎమ్మెల్యేను సన్మానిం చారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయవలసి ఉందని అన్నారు.ఆరు గ్రామాలలో 65 లక్షల సిసి రోడ్ల పనులు ప్రారంభోత్సవానికి నేడు భూమి పూజ చేసినట్లుగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల్ డెవ లప్మెంట్ అధికారి దాసా నాయక్ తాసిల్దార్ అనిల్ కుమార్ పిఆర్జె ఈ సుధాకర్ మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి, సోమలాపురం ఎంపీటీసీ మొండి మల్లికార్జున,మురడి ఎంపిటిసి గంగాధర, క్లస్టర్ ఇంచార్జ్ కాదలూరు మోహన్ రెడ్డి, మా కాశి వెంకటేశులు,శ్రీరాములు,పులకుర్తి సర్పంచ్ దోనప్ప,వసగుడ్డం నాయకులు వన్నూరు స్వామి, అంబన్న గులెప్ప బసవ శంకరప్ప, గంగాధర, చంద్ర, నాగలాపురం నాయకులు గోవిందు, తిమ్మయ్య ,మల్లి గౌడ వెంకటేశులు,శి న , దేవేంద్ర బొజ్జప్పసర్పంచ్‌హనుమంత్‌రెడ్డి సురేంద్ర మండల నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు ప్రారంభం

**– అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ – ఎమ్మెల్యే ఎంఎస్ రాజు**

**మడకశిర, అక్టోబర్ 14,మనంన్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డిఏ ప్రభుత్వం ఎంతగానో ప్రతిష్టత్మకంగా చేపట్టిన పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాలను ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఘనంగా ప్రారంభించారు. మడకశిర మండలం, పంచాయతీ కేంద్రమైన గౌడనహల్లి గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే తో పాటు, పార్టీ ఇంచార్జీ తిప్పేస్వామి తదితరులు కలసి పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాలు ప్రారంభించి వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసారు.మొదట గ్రామంలోని వాల్మీకి మహర్షి, భక్త కనకదాసు విగ్రహాలకు వారు పూలమాలలువేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం ద్వారా చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణనికి భూమి పూజ చేపట్టారు.అదేవిదంగా గ్రామంలో నెలకొన్న తాగునిటీ సమస్యను ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే తాగునిటీ సమస్యను పరిష్కరించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధి కుంటుపడిందన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతు న్నామన్నారు.'పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. నేటి నుంచి మండల వ్యాప్తంగా ప్రతి పంచాయతీలలో పల్లె పండుగ వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 13,324 గ్రామాల్లో ఒకేసారి పల్లె పండుగ వారోత్సవాలు ప్రారంభించడం జరిగిందన్నారు.దీనిలో



భాగంగా దాదాపు రూ.4,500 కోట్ల వ్యయంతో 30 వేల పనులను చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. 3 వేల కిలో మీటర్ల మేర సీసీ రోడ్లు, 500 కిలో మీటర్ల తారు రోడ్లు, వ్యవసాయ కుంటలు, పశువుల శాలలు, ఇంకుడు గుంతలు నిర్మాణ%శీ% పనులుకు కూటమి ప్రభుతం శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు.ఇదే నెల 14 నుంచి 20వ తేదీ వరకు 'పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుంద న్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ విఎం పాండురంగప్ప,మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ,ఉపాధి హామీ పథకం ఏపీడి లక్ష్మీ నారాయణ, ఎంపీడీఓ సోనిబాయి,క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు, ప్రధాన కార్యదర్శి కోట్ల రంగేగౌడ్, క్లస్టర్ 2 ఇంచార్జీ కన్నా,తదితరులు, జనసైనికుడు వెంకటేష్ గుప్తా,తెలుగుదేశంపార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# అత్త కోడలుపై అత్యాచారంనకు పాల్పడిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి



**– అంగన్వాడీల యూనియన్ నాయకురాళ్లు శ్రీదేవి ఉషారాణిలు**

**మడకశిర, అక్టోబర్ 14,మనంన్యూస్:** హిందూపురం నియోజకవర్గం, చిల మత్తూరులో ఉపాధి వలస కూలీలు అత్త కోడలుపై అత్యాచారంనకు పాల్పడిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని మడకశిర ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అంగన్వాడీ యూనియన్ నాయకురాళ్లు,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీదేవి, జిల్లా కమిటీ సభ్యురాలు ఉషారాణి డిమాండ్ చేసారు.సోమవారం వారు హిందూపురం ప్రభుత్వ అస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాళ్లు అత్త, కోడళ్ళను పరామర్శించి మనోదైర్యం నింపారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పొట్టకూటికోసం కడుపుచేతపట్టుకుని వలస వచ్చిన ఉపాధి కూలీలైన అత్త, కోడలు పై అత్యాచారానికి పాల్పడిన దుర్మార్గులను కఠినంగా శిక్షించేవరకు బాధితులకు సిఐటియు, ప్రజాసంఘాలు, జిల్లా అంగన్వాడీ యూ నియన్ అండగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, అధ్యక్షులు శ్రీనివాస్,ఇంతియాజ్, శ్రామిక మహిళకన్వీనర్ దిల్ షాద్,హిందూపురం ప్రాజెక్ట్ అధ్యక్షురాశోభరాణి, కార్యదర్శి లావణ్య, ఐద్వా, సిఐటియు నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుకు అడుగులు

**– బుళ్ళసముద్రంలో తాగునీటి సమస్య పరిష్కరానికి చర్యలు – ఎమ్మెల్యే ఎంఎస్ రాజుకు కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామ ప్రజలు**

**మడకశిర, అక్టోబర్ 14,మనంన్యూస్:** ఇటీవలే జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మడకశిర నియోజకవర్గం ప్రజలకు ఎన్డిఏ అభ్యర్థి, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఇచ్చిన హామీలు అమలుకు ఎమ్మెల్యే రాజు అడుగులు వేస్తున్నారు. దీనిలో భాగంగానే మసకశిర మండలంలోని బుళ్ళసముద్రంలో కొత్తగా బోరు బావి త్రవ్వించడంతో సమృద్ధిగా నీళ్లు పడడంతో గ్రామ ప్రజలు ఎమ్మెల్యే రాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఎమ్మెల్యే గా బాధ్యతలు చేపట్టినప్పటినుంచి నియోజకవర్గంలో ఎక్కడ తాగునీటి సమస్య ఉందంటే అక్కడ కొత్తగా బోరుబావ్వులు త్రవవించి తాగునీటి సమస్యకు చెక్ పెడుతున్న ఎమ్మెల్యే, అదేవిదంగా పాఠశాల, రెసిడెన్సీయల్ పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా యుద్ధప్రాతిపదికన బోరు బావులు త్రవ్వించి త్రాగునీరుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న ఎమ్మెల్యే రాజుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, మహిళలు, ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

**– మండల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి**

**– జిల్లా పంచాయతీ అధికారిని సమత**



**గోరంట్ల, అక్టోబర్ 14 మనంన్యూస్ :** మూడు రోజులు భారీ వర్షాలు నమోదైన కారణంగా మండల వ్యాప్తంగా ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగ కుండా మండల అధికారులు సిబ్బంది సమన్వయంతో ప్రత్యేక దృష్టి సారించి అప్రమత్తంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి మరియు మండల ప్రత్యేక అధికారిని సమత సూచించారు, సోమవారం పట్టణం లోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనం లో మండల స్థాయి అధికారులందరికి సైక్లోన్‌పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.మండలంలో ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెండు పునరావస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరు పంటలతో పాటు వాగులు వంకలు చెరువుల వద్ద ఎవరు వెళ్లకుండా అప్రమత్తం చేయాలన్నారు. ఇప్పటికే నిండిన చెరువుల వద్ద ఇరిగేషన్ అధికారులు అప్పుడప్పుడు పర్యటించి ఎలాంటి గండి పడకుండా చెరువు కట్టలు కోతలకు గురికాకుండా చూడాలన్నారు, ఈ సమావేశంలో ఎంపీడీఓ పి. నరేంద్ర కుమార్ ,తాసిల్దార్ మారుతి, పంచాయతీ ఇఓ ఆర్ డి శివన్న,గోరంట్లడాక్టర్‌కళ్యాణశ్రుతి, కొండాపురం డాక్టర్ మాధవి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈమోహన్,పంచాయతీరాజ్‌ఏఈవరప్రసాద్,హౌసింగ్ ఏఈ గణేష్,ఐసిడిఎస్ సూపర్వైజర్‌నాగరాణి,ట్రాన్స్కోఏఈబాలకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మడకశిరలో అన్న క్యాంటిన్ ప్రారంభించిన ఎమ్మెల్యే సతీమణి ఉమాదేవి రాజు



**మడకశిర, అక్టోబర్ 14,మనంన్యూస్:** మడకశిర పట్టణంలో మూతపడ్డ అన్న క్యాంటిన్ ఎట్టకేలకు సోమవారం ఎమ్మెల్యే ఎంఎస్ రాజు సతీమణి శ్రీమతి ఉమాదేవి రాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే దంపతులు చేతులమీదుగా పేదలకు రూ 5 కే భోజనం అందిం చారు. నేటి నుంచి మడకశిర పట్టణంలో రూ 5కే ఉదయం టిఫిన్, మధ్యా హ్నం భోజనం,సాయంత్రం డిన్నర్ అందిస్తూ పేదల ఆకలి తీర్చేందుకు ఎంతగానో దోహద పడుతుందని ఎమ్మెల్యే దంపతులు తెలిపారు.

# గ్రామాల్లో మళ్లీ కొత్త వెలుగులు..

**ఐదేళ్లుగా దూరమైన అభివృద్ధికి నేడు రెక్కలు**

**గ్రామాభివృద్ధికి రు. 4500కోట్లు..**

**రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**



**అనంతపురం మనం న్యూస్ ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం అందించిన 15వ ఆర్థిక సంఘం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు మొత్తంగా రూ.4,500 కోట్లు గ్రామాల అభివృద్ధికి వెచ్చిస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌తెలిపారు. పల్లెల రూపురేఖలు మార్చేం దుకు, గ్రామాల ఆర్థిక పరిపుష్టికి ఈ నిధులు దోహద పడగల వన్నారు.ఇది మంచి ప్రభుత్వం అనేందుకు పల్లె పండుగే నిదర్శనమన్నారు. గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ,రాష్ట్రముఖ్యమంత్రినారాచంద్రబాబునాయుడు, ఉప ముఖ్య మంత్రిపవన్‌కల్యాణ్‌లకుమంత్రిసత్యకుమార్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.